THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
విడిగా	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 247 | హైద్రాబాదు సోమవారం 20 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

విమాన ప్రమాదంలో బల్వంతరాయ్ మెహతా మృతి

అహ్మదాబాద్, సెప్టెంబర్ 19

గుజరాత్ ముఖ్యమంత్రి బల్వంతరాయ్ మెహతా విమాన ప్రమాదములో చనిపోయాడు ఇతన్ని తీసుకొని నేటి మధ్యాహ్నం రెండు గంటల పదిహేను నిముషాలకు అహ్మదాబాద్ నుండి మిఠాపూర్‌కు బయలుదేరిన విమానం నాల్గుగంటల పదుదిహేను నిముషాలకు భుజ్‌కు 80 మైళ్ళదూరంలో సుతారివద్ద కూలిపోయింది. దీనిలో ప్రయాణించిన సరోజ్‌బెన్ మెహతా (ముఖ్యమంత్రి భార్య) పి. డి. పెర్రైరా, గుజరాత్ సమాచార్ చీఫ్ రిపోర్టర్ కె. పి. షా పైలెట్ మిస్టర్ ఇంజనీర్ చనిపోయారు.

చైనా అల్టిమేటం గడువు మరో 3 రోజులు పొడిగింపు

సైనికనిర్మాణాల సమష్టిపరిశీలన ప్రతిపాదనకు చైనా నిరాకరణ

భారత సైనికులు లేవనెత్తుకవెళ్లిన చైనీయులను, గొర్రెలను అప్పగించాలని డిమాండు

పెకింగ్, సెప్టెం19

చైనా భారత దేశానికి సిక్కిం టిబెటు సరిహద్దులోని సైనిక నిర్మాణాల తొలగించివేయాలని ఇచ్చిన అల్టిమేటం గడువును సెప్టెంబర్ 22 వతేదీ బుధవారం మధ్యరాత్రికి పొడిగించినటుల నవ చైనావార్తాసంస్థనేడు ప్రకటించింది.

చైనా నేడు భారత చార్జుడి అఫేర్స్ జె. యన్. మెహతాకు పెకింగ్ టైము సాయంత్రం నాల్గు గంటలకు అందచేసిన నోట్ ప్రకారం 23 సెప్టెంబరు మధ్యరాత్రి (భారత కాలమానం 21-30 నిమిషాలు) వరకు ఈగడువు పొడిగించింది.

నేడు చైనా సెప్టెంబరు 17 వ తేదీ అలిటిమేటంలో పేర్కొన్న ఆరోపణలనే పునరుచ్చారించింది. భారత ప్రభుత్వం కోరినటుల సమష్టి పరిశీలనకు అంగీకరించలేదు.

భారత సైన్యాలు టిబెట్‌లోనికి చొచ్చుకొని రావడాన్ని మానాలని లేవనెత్తుక వెళ్ళిన సరిహద్దులోని చైనీయులను, పశువులను అప్పగించాలని ఇకముందు సరిహద్దుదాటుల చేసిదాంధిడడాన్ని మానాలని కోరింది. లేనిచో కలిగే అన్ని పరిణామాలకు ఇండియా బాధ్యత వహించవలసి రాగలదని హెచ్చరించింది,

చైనా డిమాండ్లను పూర్తిచేయకుండా ఉండటానికయి భారతీయులు కాలయాపన చేస్తున్నారని నేటిచైనా పత్రం ఆరోపిస్తున్నది. టిబెట్ సిక్కిం సరిహద్దులో ఇండియానిర్మించిన సైనిక కట్టడాల సమష్టి పరిశీలనకు ఇంతకు క్రితం నాల్గుసార్లు ఇండియా నిరాకరించినదని, ఇప్పుడు సహజమైన తన రాజ్యవిస్తరణ విధానాన్ని సమర్థించుకుంటూ భారత ప్రభుత్వం అశక్తుగా ధోరణిని మార్చుకోవలసిన అవసరమేమిటని ఈనోట్‌లో పెకింగ్ ప్రభుత్వం ప్రశ్నించింది,

చైనా గట్టిగా ఈ సైనిక కట్టడాల తొలగించాలని కోరడంవల్ల నేభారత ప్రభుత్వ వైఖరిలో నిస్సందేహంగా ఈ మార్పు వచ్చి తుండాలనిఅంతమాత్రాన తన దురాక్రమణ కాంక్షలను చర్యలను విడనాడిందా? అన సంశయాన్ని వ్యక్తం చేసింది.

భారత చార్జుడి అఫేర్స్‌కు చైనా నోటు అందచేయబడిన తర్వాత విదేశ పత్రికా ప్రతినిధులు పిలువబడివారికి ఈ పత్రం ప్రతి ఒకటి ఇవ్వబడినది. ఇందులో ఇండియా పొడిగించబడిన ఈ వ్యవధిలో సైనిక నిర్మాణాలతొలగించనిచో ఏమి జరుగబోయేది స్పష్టపరచబడలేదు. ఏనో తీవ్ర పరిణామాలు కలుగుతాయనేవెరింపుమాత్రమే ఉన్నది.

చైనా సిక్కిం టిబెటు సరిహద్దులోని సైనిక నిర్మాణాల సమష్టి పరిశీలనకు అంగీకరించలేదు. చైనా తన పత్రంలో టిబెటు సిక్కిం సరిహద్దు దాటి ముందుకు వచ్చి సైనిక నిర్మాణాల సాగించారని తమవద్ద పుష్కలముగా సాక్ష్యాధారాలున్నాయని భారత ప్రభుత్వం ఈవిషయాన్ని ఎరుగునని అందువల్ల దర్యాప్తు అవసరం లేదని సూచించింది,

ఇండియా ఈ నెల 17 వ తేదీన ఇచ్చిన సమాధానంలో ఈసరిహద్దులో టిబెటు వైపు సైనిక నిర్మాణాలు జరిగిఉంటే ఉండవచ్చని అంగీకరించినదని చైనా సిక్కిం సరిహద్దు నిర్ధారణ చేయబడినదేనని చైనా సరిహద్దు కాపలా సైనికులకు ఈ నిర్మాణాలను ఇండియా ఎక్కడ చేసింది తమ అరచేతిలోని రేఖలవలె తెలుసని ఈ పత్రములో పేర్కొన్నది.

భారత సైనికులు లేవనెత్తుకవెళ్ళినవల్లురు చైనా సరిహద్దు పౌరులను 800 గొర్రెలను 59 ఇడలబర్రెలను అప్పగించివేయాలనిగూడ చైనాకోరింది

చైనాముక్కు చితకకొట్టగలం

భారత్‌కు అగ్రరాజ్యాల అండ: చైనా ఏకాకి అయ్యేస్థితి

చైనా సైనిక బలహీనతల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

పాకిస్థాను పశ్చిమ భూభాగములో పోరాడుతూ, తూర్పు పాకిస్థానులో రెండవ రంగము ప్రారంభించుటకు భారత దేశాన్ని సన్నద్ధమవ్వనున్నది. కలైకుండా, బారక్‌పూరు,జగ్దోగాల మీద విమానదాడులు జరిపింది.

పలుచోటాలలో సైనిక సమీకరణ చేస్తున్నటు స్పష్టంగా కనిపిస్తున్నది.ఈ తరుణంలోనే సిక్కింభూటాన్ సరిహద్దుల్లో చైనా సైనిక సమీకరణ చేస్తున్నది. భారతదేశంమీద మరొకసారి దాడిచేస్తుందాఅని ప్రపంచమంతా ఆందోళన పడుతున్నది.

చైనా దాడిచేస్తే, 1962లో వలె భారతభాగంలో పురోగమించలేకపోవాలాలు ఇపుడులేవు. మన సైన్యాలు కొండలయుద్ధంలో తర్ఫీదుపొందాయి. అధునాతన ఆయుధాలను నేడు కలిగివున్నాయి. చైనాదాడిని నిగ్రహించి, తిప్పికొట్టగలశక్తి మనరక్షణదళాలకి పుడున్నది.

ఈయుద్ధం ప్రజ్వలిస్తే, తీవ్రతరమై, దీర్ఘకాలం సాగే అవకాశం వుంది, అయితే చైనా సాయుధబలగాలు, ఈరంగంలో దీర్ఘకాలికి పోరాటాన్ని సాగించగలవా అన్నదిప్రశ్న.

టిబెట్‌లో, 1963 లో కంటె రవాణామార్గాలు విస్తరించినమాట యదార్థమే. అయినప్పటికీ. టిబెట్ సింకియాంగులలో పోరాడే సైన్యాలు రైలుమార్గాలకు వెయ్యిమైళ్ళు దూరముగా వుంటాయి; రోడ్డుమార్గాలకు 500-1000 మైళ్ళ దూరంలో వుంటాయి. అందుచేత కావలసినంతసాధన సంపత్తిని రంగానికి దగ్గరలో నిల్వచేసుకోవాలి,లేదా ఉత్పత్తి స్థావరాలనుండి తెచ్చుకోవాలి. ఈనిల్వలు, వెయ్యిమైళ్ళ మేరసరుకుతెచ్చి రవాణాసౌధనాలను మనకాంబర్లు బాంబులువేసి, నాశనం చేస్తాయి.

దీనికితోడు, అమెరికా విటనులు మనకు సహాయంచేస్తాయి. అమెరికా తప్పక ఎఫ్.104 విమానాలను ఈసారి ఇస్తుంది. అందుచేత మనవైమానికదళశక్తి అధికమూ అధునాతనమూ అవుతుంది. లేదా ఇంతకుపూర్వం వాగ్దానము చేసినట్లు ఆకాశరక్షణ పథకాన్ని అమలుజరుపుతుంది.

యుద్ధరంగం కాబోయే ప్రాంతం దుర్గమమైన ముంచుకొండలప్రాంతంగనుక, ఇరువైపులాకూడా ఇబ్బందే. ఇంత సాధకన-పత్తి వున్నా, తుదిలో చైనా దీర్ఘకాలం పోరాడలేదు. భారతదేశం వెనుకటివలె సునాయసంగా తిరోగమించదు.

చైనాకు సైనికబలగంఉన్నా, ఈ రంగంలోఉపయోగించగలిగేదితక్కువగానే వుంటుంది. భారతదేశం రెండవ రంగంలో పోరుతూకూడా, ఈరంగములో చైనా కంటెఅత్యధికసంఖ్యలో సైనికబలాలను దింపగలదు.

ఈరంగంలో చైనాకు 14 దివిజన్ల సైన్యం ఉంటుంది. కాని దేశభద్రతకు కొంతఉంచి, మిగిలినదానినే గదా రంగానికి తేగలిగేది? ఇంతకుమించిన సైన్యాన్ని ఇవ్వగలిగినశక్తి భారతదేశానికున్నది.

ఈసారి వైమానికయుద్ధం జరిగే అవకాశంకూడా వున్నదిగనుక, చైనా వైమానికబలాన్ని అంచనా వేయవలసివున్నది. 1964-65కి మొత్తం 2,800 విమానాలు చైనాకున్నట్లు అంచనా వేయబడింది. దాదాపు ఇవన్ని మిగ్‌విమానాలే. యివికాక పొరయాణానికి వినియోగించబడుతున్న విమానాలు 850 ఉంటాయి. ఇవి రంగానికి సరుకులను, సైనికులను చేరవేయుటకు వినియోగపడతాయి. చైనాకున్న విమానాలసంఖ్య అధికంగావున్నా, వైమానికులకు తగినంత తర్ఫీదు ఇవ్వలేదని తెలుస్తున్నది.

చైనాకు క్షిపణులున్నా, వున్నవి దేశంలోని ముఖ్య పారిశ్రామిక కేంద్రాల రక్షణకుమాత్రమే సరిపోతాయి. ఈరంగందాకా అవి వచ్చే అవకాశాలు అంతగాలేవు.

అత్యంతవేగంగా పయనించగలిగిన అధునాతన బాంబరు విమానాలను చైనా తయారుచేసిన సూచనలేవీ కనుపించటంలేదు.

చైనాకు మరొక బలహీనతకూడా ఉంది. దాదాపు అన్నిరకాల సైనిక పరికరాలను రష్యా చైనాకు ఇవ్వటంలేదు. అందుచేత, మిగ్‌విమానాల విడిభాగాల కొరత ఏర్పడుతుంది. చైనా దాడిచేస్తే, తగినట్లు తాను వ్యవహరించగలనని, భారతదేశానికి ఆయుధాలు సప్లయిచేయటానికి అంతరాయం కలుగనీయనని రష్యా హామీ నిచ్చింది.

ఈవిధంగా, చైనా, తనకున్న కొద్ది ఆయుధ సంపత్తితో మూడు అగ్రరాజ్యాలు అండగానిలిచిన భారతదేశముతో తడపడవలసిన పరిస్థితి ఏర్పడింది. తద్వారా ప్రపంచాన్నే చైనా ఒంటరిగా వ్యతిరేకించచూస్తున్నది.ఇది చైనాకున్న మరొక బలహీనత.

ఇట్లని, చైనాను చులకనచేయలేం. అందుకే భారతప్రభుత్వం ఈ రంగములోకూడా తగిన రక్షణచర్యలకు పూనుకొన్నది.

చైనా జోక్యంవల్ల ప్రపంచ యుద్ధం

మలేషియా ప్రధాని హెచ్చరిక

కౌలాలంపూర్, సెప్టెం 19

భారత-పాక్ పోరాటంలో చైనా జోక్యం కలుగచేసుకోడం,ప్రపంచ యుద్ధానికి సులువుగా దారితీస్తుందని మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నేడు హెచ్చరించారు.

చైనా అల్టిమేటమ్ ఒకవేళ అమలు జరిగితే మాత్రం ఇతర దేశాలు కూడా తప్పకుండా రంగంలోకి దిగుతాయని టుంకు అన్నాడు. అయినా పరిస్థితి విషమించి ప్రపంచ యుద్ధ వాతావరణం ఏర్పడితే ప్రమాదం రాకుండా వుండుదనే తాను ఆశిస్తున్నాననీ, ప్రస్తుత పోరాటానికి శాంతియుత పరిష్కారాన్ని కనిపెట్టడానికి ప్రతిదేశం సహాయపడాలని ఆయన అభ్యర్థించాడు. ఈ పోరాటాన్ని పరిష్కరించడానికి కామన్‌వెల్తుదేశాల ప్రధానులు సమావేశం కావాలని గత వారం ఆయన చేసిన ప్రతిపాదనపై ఇంతవరకు ఏమీ తేలలేదు.

ఇండో-పాక్ పోరాటాన్ని విరమింపచేసి శాంతికి కృషిచేయడంతప్ప మలేషియా మరేవిధంగా చిక్కుకొనదలుచుకోలేదని టుంకు తమ ప్రభుత్వ వైఖరిని స్పష్టపరిచాడు.

తక్షణమే కాల్పుల విరమణను సాధించాలి

చైనా అల్టిమేటం దృష్ట్యా భద్రతా సమితి సభ్యుల భావన

ఐక్యరాజ్య సమితి, సెప్టెంబరు 19

భారత – పాకిస్తాను యుద్ధం ఇతర దేశాలకు విస్తరించక పూర్వమే దానిని ఆపివేయటం తక్షణ కర్తవ్యమని అమెరికా ఐక్యరాజ్య సమితికి తెలియజేసింది.

అత్యంత ప్రమాదకరంగాతయారైనేటి పరిస్థితులలో ప్రతిక్షణం గడుస్తున్నకొద్దీ పరిస్థితులు మరింత ప్రమాదకరంగాతయారయినదని ఇరువైపులవారికి తాము ఏకీభవిస్తున్నామని అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు చెప్పారు. అందుచేత భద్రతాసమితి కృతనిశ్చయంతో కాలాతీతంకాక పూర్వమే ఈ సంక్షోభాన్ని చక్కబెట్టాలని సూచించారు. అంతేగాని, ఐక్యరాజ్య సమితి చార్టరులోని 7వ అధ్యాయంలోని ఏ సూత్రాన్నీ వీరు ఉటంకించలేదు.

మొన్న ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కూడా భారత-పాకిస్తాన్ సంఘర్షణ నాపుటకు ఇటువంటి సూచననే చేశారు.

చైనా బేదరింపులవల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగాతయారయింది గనుక, యుద్ధం విస్తరించే ప్రమాదము ఉన్నదిగనుక ఈ వారాంతంలోగానే కాల్పుల విరమణ జరిగేట్లు భద్రతా సమితి చూడాలని నెదర్లాండ్సు ప్రతినిధి డి-బ్రూన్ అన్నారు.

యుద్ధాన్ని విస్తరింపచేసే ప్రమాదం అధికమైంది కనుక భద్రతా సమితి తక్షణమే యుద్ధం విరమింప చేసే చర్యలకు దిగాలని అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు సూచించారు.

అత్యంత ప్రమాదకరంగాతయారైనేటి పరిస్థితులలో ప్రతిక్షణం గడుస్తున్నకొద్దీ ప్రమాదకరంగాతయారైనదాన్ని నెదర్లాండ్స్ ప్రతినిధితో తాము ఏకీభవిస్తున్నామని అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు చెప్పారు. అందుచేత భద్రతాసమితి కృతనిశ్చయంతో కాలాతీతంకాక పూర్వమే ఈ సంక్షోభాన్ని చక్కబెట్టాలని సూచించారు. అంతేగాని, ఐక్యరాజ్య సమితి చార్టరులోని 7వ అధ్యాయంలోని ఏ సూత్రాన్నీ వీరు ఉటంకించలేదు.

మొన్న ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి కూడా భారత-పాకిస్తాన్ సంఘర్షణ నాపుటకు ఇటువంటి సూచననే చేశారు.

చైనా బేదరింపులవల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగాతయారయింది గనుక, యుద్ధం విస్తరించే ప్రమాదము ఉన్నదిగనుక ఈ వారాంతంలోగానే కాల్పుల విరమణ జరిగేట్లు భద్రతా సమితి చూడాలని నెదర్లాండ్సు ప్రతినిధి డి-బ్రూన్ అన్నారు.

యుద్ధాన్ని విస్తరింపచేసే ప్రమాదం అధికమైంది కనుక భద్రతా సమితి తక్షణమే యుద్ధం విరమింప చేసే చర్యలకు దిగాలని అమెరికా ప్రతినిధి గోల్డుబెర్గు సూచించారు.

సమితి సభ్యులలో పిరొక్కరే పాకిస్తాన్‌ను బలపరచుతూ ప్రసంగించారు.

ఐక్యరాజ్య సమితి చార్టరులోని ఏడవ అధ్యాయంలోని సూచనల మేరకు సమితి యుద్ధవిరమణ చేయుమని ఉభయ పక్షాలకూ ఆజ్ఞలను జారీ చేయాలన్న కార్యదర్శి ఉథాంట్ సూచనను ప్రత్యక్షంగా బలపరచుటకు అగ్రరాజ్యాలు వెనుకాడుతున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇట్టి ఆజ్ఞలను ఉభయ పక్షాలు ధిక్కరిస్తే హానికరమైన వాతావరణం ఏర్పడుతుందన్న భయాన్ని వైవేటు సంభాషణలో సమితి సభ్యులు వ్యక్తపరుచుతున్నారు.

ఆఫ్రికా ఆసియా సంఘవిజ్ఞప్తికి చైనా అడ్డు

కయిరో, సెప్టెంబరు 19

ఆఫ్రికాఆసియా సమైక్యతా సంఘ కార్యాలయం పోరాటాన్ని విరమించుమని ఇండియా-పాకిస్తాన్లకు విజ్ఞప్తి చేయడాన్ని కమ్యూనిస్టు చైనావ్యతిరేకిస్తున్నది. ఒకవేళ్ళ ఇట్టి విజ్ఞప్తి చేయవలసివస్తే దానిలో కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయాధికారాన్ని ఇవ్వాలన్న అంశాన్ని చేర్చాలని కోరింది.

భద్రతాసమితిపూనుకోవాలనికోరాన్ ప్రతినిధి అన్నాడు.

సమితి సభ్యులలో పిరొక్కరే పాకిస్తాన్‌ను బలపరచుతూ ప్రసంగించారు.

ఐక్యరాజ్య సమితి చార్టరులోని ఏడవ అధ్యాయంలోని సూచనల మేరకు సమితి యుద్ధవిరమణ చేయుమని ఉభయ పక్షాలకూ ఆజ్ఞలను జారీ చేయాలన్న కార్యదర్శి ఉథాంట్ సూచనను ప్రత్యక్షంగా బలపరచుటకు అగ్రరాజ్యాలు వెనుకాడుతున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇట్టి ఆజ్ఞలను ఉభయ పక్షాలు ధిక్కరిస్తే హానికరమైన వాతావరణం ఏర్పడుతుందన్న భయాన్ని వైవేటు సంభాషణలో సమితి సభ్యులు వ్యక్తపరుచుతున్నారు.

పోరాట విరమణ జరుపవలసింది పాకిస్తాన్

భద్రతా మండలి పాకిస్తాన్‌పై చర్య తీసుకొనాలని మలేసియా ప్రతినిధి వాదన

న్యూయార్క్, సెప్టెం 19

ఉథాంట్ పిలుపు ననుసరించి పోరాట విరమణకు భారతదేశం అంగీకరించడాన్ని పేర్కొంటూ పాకిస్తాన్ నిర్నిబంధంగా పోరాట విరమణకు అంగీకరించనందుకు, కాశ్మీర్‌లో పాకిస్తాన్ పాయుధ దుండగీండ ప్రవేశపెట్టినందుకు విచారాన్ని వ్యక్తంచేస్తూ, పాకిస్తాన్ పోరాటాన్ని మానవలెనని భద్రతా మండలి కోరాలని ఈ నాల్గు అంశాలతో కూడుకున్న తీర్మానాన్ని తాము బలపరుస్తామని మలేసియా ప్రతినిధి రాధాకృష్ణ రమణి నిన్న భద్రతా మండలిలో ప్రకటించాడు.

పాకిస్తాన్ కాశ్మీర్‌లోకి పెక్కు విధాల కొచ్చుకొనివచ్చి సాయుధ విప్లవోపాయల దింపిన తర్వాతనే భారతదేశం ప్రతీకార చర్యకు పూనుకున్నదని ఉథాంట్ రిపోర్టులోని ఉదాహరణలిస్తూ ఈతను ప్రసంగించాడు. భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సమితి కార్యదర్శి ఉథాంట్‌కు శేషరతుగా పోరాటాన్ని విరమించడానికి సంసిద్ధతను తెలుపగా పాకిస్తాన్ పోరాట విరమణకు షరతులను విధించినదని రాధాకృష్ణ రమణి అన్నాడు.

కాశ్మీరులో ప్లెబిసైట్ జరుపాలన్న వాదనను బలపరచుకునేందుకు పాకిస్తాన్ కాశ్మీరులోకి సాయుధ విప్లవుల దింపినదని భద్రతా మండలి తన అంతర్జాతీయ బాధ్యతల నిర్వర్తించి ప్రపంచ మానవాళికి ఉపయుక్తమైన దిగా నిరూపించుకోవాలని కోరారు.

+—

అంబాలా విమాన దాడిలో మృతుల సంఖ్య 13 కు పెరుగుదల

అంబాలా, సెప్టెంబరు 18

పాకిస్తాన్ బాంబులువేసి నాశనం చేసిన వైద్యశాలలో గాయపడిన వారిలో నిన్న మరిద్దరు మరణించారు. దీనితో మృతుల సంఖ్య 18 కు పెరిగింది.

చనిపోయినవారిలో ఆడ్డరు స్త్రీలు అంబాలా కంటోన్మెంటుకు, అంబాలా నగరానికి మధ్యనున్న కాలనీ నివాసులు.

అంబాలా మిలిటరీ హాస్పిటలుమీద బాంబులు, సర్ హింద్ క్లబ్‌మీద రెండు కాలనీమీద రెండు, ఒక్కొక్కటి వెయ్యి పౌనుల బరువుగల బాంబులను శత్రువు ప్రయోగించాడు.

లఢక్ సిక్కిం సరిహద్దులలో చైనాసైనికుల సమీకరణ

పాకిస్తాన్ చైనా ఆయుధాల వాడుతున్న నిదర్శనాలు

సియాల్‌కోట్ రంగంలో పాక్ దళాల తిరోగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19

లఢక్ ప్రాంతంలో కారాకోరమ్ కనుమకు దక్షిణ దిశలో వున్న దౌలత్‌బెగ్ ఓడికి అభిముఖంగా కాలిదారి కూడలికి సమీపాన చైనా సైనిక దళాలు కనపడుతున్నాయని అధికార రీత్యా నేడు ప్రకటించబడినది.

నిన్న సిక్కింకి అభిముఖంగా దామ్‌ఛోక్ ప్రాంతాలలో కూడా చైనా సైనికులు చాలా దగ్గరిగా కనపడినారు. కాని భారతీయ సైనికుల అధీనంలో వున్న ప్రాంతాలలోకి చైనా సైనికులు ఇంతవరకుచొచ్చుకొని రావడానికి ప్రయత్నించలేదు.

ప్రస్తుతం కొనసాగుతున్న పోరాటంలో పాడుకోడానికి పాకిస్తాన్ చైనానుండి యుద్ధ సామగ్రిని అరువు తెచ్చుకుంది. ఈ అరువు తీసుకున్న సామగ్రిని పాకిస్తాన్ ఎక్కడెక్కడ ఉపయోగించుకుందో ప్రస్తుతం ఆధారాలు లభిస్తున్నాయి. ఛాంబ్ రంగంలో ఇటీవల భారత సైనికులకు స్పష్టంగా చైనా గుర్తులున్న డబల్ అక్షన్ టైమ్ ఫ్యూజ్‌లు దొరికాయి. చైనానుండి తీసుకున్న టాంక్ విధ్వంసక క్షిపణులను కూడా లాహోర్ రంగంలో పాకిస్తాన్ పనియోగించిందని కూడా అధికార రీత్యా వెల్లడైనది.

గత కొన్నిరోజులలో ఈ రంగంలో భారతీయ సైనికులు ఈ క్షిపణులతో పాటు మిగతా టాంక్ విధ్వంసక ఆయుధాలను చేజిక్కించుకొన్నారు.

సియాల్‌కోట్ రంగం

సియాల్‌కోట్ విభాగంలో మన సేనలు ఇంకా ముందుకు పురోగమిస్తున్నాయి. పసరూర్-సియాల్‌కోట్ రైల్వేకు పశ్చిమదిక్కువవున్న జస్రోరమ్ ప్రాంతాన్ని పాక్ దళాలు ఖాళీ చేసి వెనక్కి తగ్గినవి.

ఛాంబ్‌కి నైరుతి దిశలోవున్న బుటురు దొగాండీ ప్రాంతంలోకి మన సేనలు ప్రవేశించాయి. ప్రస్తుతం ఇంకా ముందుకు తరలుతున్నాయి.

ఛాంబ్‌కి సియాల్‌కోట్‌కు ఆగ్నేయ దిశలో 15 మైళ్ళ దూరానవుంది. ఇక్కడే మన సైన్యంసియాల్‌కోట్-పసరూర్-నాలోవల్ రైల్వే లైనును ధ్వంసం చేసింది.

అఖ్నూర్‌కి దగ్గిర సెప్టెంబర్ 17 న భారత దళాలు మరో రెండు స్థావరాలను వశం చేసుకున్నాయి.ఈ ప్రాంతాలలో ఉభయ దళాల మధ్య జరిగిన ఘర్షణలో 88 పాక్ సైనికులు చనిపోయారు, 80 మంది గాయపడినారు.

భారత వైమానిక దళం వీరవిహారం

పాసరూర్ "ఛాంబ్" బారియన్ విభాగాలలో పోరాడుతున్న మన దళాలకు నేడు మధ్యాహ్నం మన వైమానిక బలం ముందుకు చొచ్చుకొనిపోయి సహాయపడింది.

ఈ విమానాలు పాకిస్తాన్ ఆయుధ శకటాలకు, శకట్నిదళాలను నాశనం చేశాయి. శత్రువుకు ఆధారంగావున్న సరఫరా మార్గాలనుకూడా స్థంభింప చేశాయి.

పాసరూర్‌రంగంలో రెండు శత్రు టాంకులు, ఏడు ఫారీట్రక్కులు కూడా ధ్వంసం చేయబడినాయి.

ఇక్కడి పాకిస్తానీశాల్పుల స్థావరాలను జాగ్రత్తగా కనిపెట్టి మన విమానాలు బాంబులువేశాయి.

ఛాంబ్-బౌరియన్ విభాగములో శత్రువుల శాల్పుల స్థావరాలను-మరికొన్ని పాక్ ఫారీవాహనాలను మన విమానాలు ధ్వంసం చేశాయి.

భావిదా విభాగంలో బాలుగు భారత నాట్ విమానాలు-మరికొన్ని ఫైటర్ విమానాలను పాకిస్తానీ యఫ్-86 సాబర్ జెట్‌విమానాలు మధ్యాహ్నము వెంటాడి దాడిచేయడానికి ప్రయత్నించాయి. వెంటాడుతున్న పాక్‌సాబర్ జెట్‌లలో రెండిని మనస్క్వాడ్రన్ లీడర్ డి. కిలర్, ఫ్లైట్ లెఫ్టినెంట్ ఎ. కపిల్ శాల్వి కిందికి కూల్చివేశారు.

ఈమాసంలో ప్రారంభంలో మొదటి పాక్‌సాబర్ జెట్ విమానాన్ని కూల్చివేసిన స్క్వాడ్రన్ లీడర్ టావెల్ కిలర్‌కు డి. కిలర్ తమ్ముడవుతాడని భోగట్టా.

నాసర్‌కు శ్రీ శాస్త్రి సందేశం

కైరో, సెప్టెంబర్ 19

చైనా అల్టిమేటమ్‌వల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా గౌ॥ శ్రీ ప్రధాని శ్రీ శాస్త్రి ప్రెసిడెంట్ నాసర్‌కు ఒక ప్రత్యేక సందేశాన్ని పంపించారు.

ఇక్కడి ఈ సందేశాన్ని భారత రాయబారి అధ్యక్ష వ్యవహారాల మంత్రికి అందజేశారు, ఆ తర్వాత ఈ సందేశాన్ని ప్రస్తుతం కాసాబ్లాంకాలోవున్న ప్రెసిడెంట్ నాసర్‌కు టెలిఫోన్ ద్వారా తెలియజేశారు.

చైనా పెద్ద యెత్తున యుద్ధానికి దిగదా?

చైనా అల్టిమేటంపై బ్రిటిష్ వర్గాల భావన

లండన్, సెప్టెంబరు 19

చైనా యుద్ధానికే దిగితే అది ఏ స్థాయిలో సాగుతుంది? భారతదేశంమీద 1962 లోవలెదురాక్రమణకు పూనుకుంటుందా? లేక సరిహద్దుమీద చిన్న స్థాయి సంఘర్షణలతో కాలం వెళ్ళబుచ్చుతుందా అనే అంశాలపై పలురకాల అభిప్రాయాలు ప్రకటించబడుతున్నాయి.

చైనా భారతదేశంతో తీవ్రపోరాటానికి తలపడదని, సిక్కిం సరిహద్దులలో స్థానిక సంఘర్షణలవరకూ సిద్ధం కావచ్చని బ్రిటిష్ ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. 1962 లో దాడిజరిపి తమకు కావలసిన రాజకీయసైనికలక్ష్యాలను చైనా సాధించింది గనుక, ఇక ఇప్పుడుపెద్దఎత్తుదురాక్రమణకు పూనుకోవలసిన అగత్యంలేదని వీరి భావన. సోషలిస్టు దేశమైన ఉత్తర వియత్నాం పక్షాన్నే యుద్ధానికి దిగని చైనా, పాకిస్తాన్ పక్షాన పోరుకు దిగదని వీరనుకొంటున్నారు.

సోవియట్ వర్గాలవారి అంచనా ఆధారాలు ఏవైనా,తుదకు ఇట్టి నిర్ణయానికే వచ్చారు. తన భూభాగానికి ప్రమాదం ఏర్పడితేనే, చైనా అమెరికాతో యుద్ధానికి తలపడుతుంది; లేకపోతే దిగదు అన్న విషయాన్ని కొరియా యుద్ధంనుండి, వియత్నాం యుద్ధంవరకూ జరిగిన పరిణామాలు వెల్లడిస్తున్నాయి. ఈ యుద్ధంలో పాకిస్తానుకు అండగా చైనా చేరుతుందనే భయతో కావాలనే భారత, పాకిస్తానులమధ్య అమెరికా యుద్ధాన్ని రగిల్చిందని, దాన్ని అదనుగా తీసికొని చైనా మీద విమానదాడులు జరిపి దాన్ని సర్వనాశనం చేయవచ్చని అమెరికా భావించింది. కాని చైనా అంత పిచ్చిదిగాదని, అలీన విధానాన్ని కొనసాగిస్తున్న భారతదేశపు అంతర్జాతీయ గౌరవ ప్రతిష్ఠలను నాశనం చేయుటకు వీలుగా, పాకిస్తానీ కుట్రలను ప్రోత్సాహిస్తూ వుంటుందని వీరూహిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్‌మీద భారతదేశం దాడిచేసినా, లేక పశ్చిమ పాకిస్తానును ఆక్రమించి, తాను సహాయం చేస్తానని చైనా ఉపప్రధాని చెన్ యీ పాకిస్తానుకు హామీ ఇచ్చాడని లండన్‌లోని పాకిస్తానీ వర్గాలవారంటున్నారు. కాని వీరాసించినదానికి బదులు, త్వరలో రాజీచేయుమని అయూబ్ ఖాన్ అమెరికా అధ్యక్షుని అర్థిస్తున్నాడు.

కైరో రాజకీయ వర్గాల భావన

చైనా పెద్ద ఎత్తున దురాక్రమణకు పూనుకుంటుందని కైరో రాజకీయ వర్గాలు భావించటంలేదు. సంఘర్షణలు ప్రజ్వలించిన నాటినుండి పాకిస్తాన్ చైనాకు యుద్ధ పరిణామాలను వివరిస్తున్నది గనుక, దానిని సంతృప్తిపరచుటకు చేసిన ప్రకటన తప్ప, ఇది యుద్ధ ప్రకటన కాదని వీరు చులకన చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ సంస్థల రక్షణ కృషి, విరాళాల సేకరణ

హైదరాబాదు, సెప్టెం 1)

ప్రస్తుత అత్యవసర పరిస్థితి చాలా జాగ్రత్తముండు సూచనలు అగపడుటవల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపక యూనియన్ వారు విశ్వవిద్యాలయపు వివిధ కళాశాలల్లో పనిచేయు అధ్యాపకులందరూ యుద్ధము లో పోట్లాడుతున్న మన సైనికులసహాయార్థము రక్తదానము చేయవలెనని వారి నందరిని అభ్యర్థించారు.

కేంద్ర ప్రభుత్వము రక్షణము నిత్యకాళ వారు ఏర్పాటుచేసినరైఫిల్ శిక్షణ పాఠశాలకు కింద దృఢకాయులుగా ఉన్న అధ్యాపకులందరికీ ఎన్. సి. సి. ఉద్యోగులు రైఫిల్ శిక్షణ నిచ్చుటకు తీర్మానించారు. ఈపథకం కింద శిక్షణ పొందగోరువారికి అన్ని సదుపాయములు కలుగజేస్తామని వారన్నారు.

నాగార్జునసాగర్ డ్యామ్
ఆరోగ్య శాఖ సిబ్బంది

నాగార్జునసాగర్ డ్యామ్ ఆరోగ్య శాఖ సిబ్బంది పాకిస్తాన్ దురాక్రమణ నెదుర్కొంటున్న మన జవాన్‌ల సహాయార్థము ప్రతినెలయుద్ధవిరమణవరకు ఒక దినము జీతము విరాళముగా నివ్వవలెనని తీర్మానించారు.

ఆరోగ్యశాఖవారిచార్యక్రమములు తీవ్రముచేయుదృష్ట్యా అదివారములు మినహా మిగతా అన్ని పెలవు దినములలో పనిచేయవలెనని కూడా వారు తీర్మానించారు.

మహబూబ్‌నగర్ డిపో రోడ్ రవాణా శాఖవారి మద్దతు

మహబూబ్‌నగర్ డిపో కార్యాలయం సిబ్బంది, రోడ్ రవాణా కార్పొరేషన్ వారు పాకిస్తాన్ దురాక్రమణ వలన ఏర్పడిన భయాందోళనలదృష్ట్యా విరోధిని మన భూభాగములో నుండి తరిమి పెట్టుటకు ప్రభుత్వమునకు తగు మద్దతునిస్తామని ఒకతీర్మానముచేశారు

ఆదనముచేతనము కోరకుండా ప్రతి దినము ఒక గంట ఆదనముగాపనిచేస్తామని కూడా వీరు తీర్మానించారు.

ఆరోగ్య వైద్య శాఖల ఉద్యోగులు

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ ఉద్యోగులు పాకిస్తాన్ దురాక్రమణ నెదుర్కొనుటలో రక్షణ కృషికి వారు ఎల్లప్పుడూ సంసిద్ధులుగానే ఉంటామని తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య శాఖ ఉద్యోగుల యూనియన్ కుచెందిన మలేరియా, ఫయిలేరియా బ్రాంచివారు సమావేశమై పై తీర్మానము చేశారు. ఈసమావేశమునకు శ్రీ టి. ఆంజయ్య ఎం. ఏల్. ఏ. అధ్యక్షత వహించారు.

యుద్ధవిరమణ లోపుగా పాకిస్తాన్ దాడిని పూర్తిగా తొలగించవలెనని శ్రీ ఆంజయ్య కోరారు.

యుద్ధవిరమణవరకు అన్ని కార్మిక యూనియన్‌లుసమ్మెలు, ఆందోళనలు మానవలెనని ఆయన అభ్యర్థించారు.

యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. యం. ఖాన్ హెల్తు ఇన్‌స్పెక్టర్లు, మలేరియా, ఫయిలేరియా, బి. సి. జి. సంస్థలవారి ఇబ్బంద లనుగురించిమాట్లాడారు.

సికింద్రాబాద్ రైల్వే కార్మికుల విరాళములు

సికింద్రాబాద్ రైల్వే కార్మికులు తమ జీతములనుండి కొంత మొత్తము విరాళముగా ఇచ్చారు. ఈ విరాళములు సికింద్రాబాద్ రైల్వే కార్మికుల సంఘపు కార్యదర్శి శ్రీ బి. కృష్ణన్‌ను ఎక్స్‌క్యూటివ్ కార్యదర్శిగాను యెన్నుకొన్నారు. మిగతా యువజన సంఘములన్నీ అర్గనైజింగ్ కార్యదర్శిని కలిసికొని ఇతర సంఘముల కార్యక్రమములతో తమ కార్యక్రమమును సమైక్యపరచవలెనని సర్వసభ్య సమావేశము వారు అభ్యర్థించారు.

సీతారాంపేట, ఆగాపుర, మంగల్ హాట్

సీతారాంపేట్, ఆగాపురం, మంగల్ హాట్‌లోని ప్రజలు మొన్నటి దినము సమావేశమై పొరసహాయోచన కాంతిసంఘమును ఒక విభాగము ను ఏర్పాటు చేశారు. దానికి శ్రీ పూర్ణచంద్రషాకిర్ పోషకులుగాను, మిలాప్ దినపత్రిక జనరల్ మేనేజరు శ్రీ వేణేంద్రపురిఖానోత్ అధ్యక్షునిగాఎన్నుకోబడ్డారు.

ఎన్నుకోబడ్డ ఇతరులు: న్యాయబాదులు శ్రీ కె రంగారావు, శ్రీ కామేశ్వరరావు ఉపాధ్యక్షులు జగత్ దాస్, కార్యదర్శి బాబురావుఆర్య, కంట్రాక్టరు అంతయ్య సంయుక్త కార్యదర్శులు.

19 మంది ప్రముఖులను కార్యనిర్వాహకసభ్యులుగా ఎన్నుకొన్నారు.

విజయవాడ తంతి రవాణా శాఖ

విజయవాడ తంతి రవాణాశాఖకిన తరగతి ఉద్యోగుల యూనియన్ వారి సర్వసభ్య సమావేశములో పాకిస్తాన్ దురాక్రమణను తీవ్రముగా ఖండిస్తూ ఏ రూపములో కోరిక ఆ రూపములో ప్రభుత్వమునకు తమ పూర్తి మద్దతు కలదని తెలుపుతూ రక్షణ నిధికి 400 రూపాయలు విరాళముగా ఇచ్చారు.

మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది

మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది యూనియన్, డెయినేజ్ సిబ్బంది యూనియన్ సంయుక్తసమావేశంలో అందరు ఉద్యోగులు, కార్మికులురక్షణ నిధికి ఒక దినము జీతము విరాళముగా ఇస్తామని తీర్మానించారు. ఈసమావేశమునకు శ్రీ కె. యల్. మహేంద్ర అధ్యక్షత వహించారు.

ధాన్య రూపేణా భూమిశిస్తు వసూలు

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ కార్యదర్శి విమర్శ

హైదరాబాదు, సెప్టెంబరు 19

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కృష్ణారావు రాష్ట్రపభుత్వం 17 జిల్లాల రైతులనుండి భూమి శిస్తును ధాన్య రూపముగా వసూలు చేయవలెనని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును నిన్న ఇచ్చట విమర్శించారు. ఈ వసూలు పనిని భారత ఆహార సంస్థవారికి అప్పచెప్పిన బాగుండునని ఆయన సూచించారు.

నమ్మకముగా నీటి పారుదలగల ప్రదేశములలో ఎకరాకు 2 క్వింటల్సు నుండి 6 క్వింటల్సు వరకు, నీటి పారుదల నమ్మకములేని ప్రదేశములో ఎకరాకు ఒక క్వింటల్ నుండి నాలుగు క్వింటల్సువరకు వసూలు చేయవలెనని ఈ భూమిశిస్తు ధాన్యరూపేణా వసూలును వర్గీకరించారని శ్రీకృష్ణారావు ఒక్కవకటనలో విశదీకరించారు. కృష్ణా తూర్పు, పశ్చిమగోదావరి ఈ మూడు జిల్లాలలో ప్రస్తుతము మిల్లు యజమానుల నుండి బియ్యమును వసూలు చేయును.

ఈ పద్ధతిలాకుండా రాష్ట్రమంతటా ధాన్యమును కొనుగోలుచేయు అధికారమును భారత ఆహార సంస్థవారికిచ్చిన బాగుండునని శ్రీకృష్ణారావన్నారు. ఈ సంస్థవారు నేరుగా రైతులతో ఒక ఒప్పందము చేసికొని నిర్ణయింపబడిన ధరలో సగము అడ్వాన్సుగా ఇచ్చిన ఇది రైతులకు ప్రభుత్వమునకు ఇద్దరికి లాభదాయకంగా ఉండునని ఆయన అన్నారు. భూమిశిస్తు ధాన్యరూపముగా వసూలుచేయు 17 జిల్లాలలో వసూలుచేయు కేంద్రములు రైతులకు సాధ్యమైనంత సమీపములో అనగాఎక్కడకూడా 5 మైళ్ళకు మించకుండా ఉండునట్లు ప్రభుత్వము ఏర్పాటుచేయవలెనని ఆయన సలహా ఇచ్చారు. నీటిపారుదలగల ప్రదేశములో 2 ఎకరములు నమ్మకముగా నీటి పారుదలలేని ప్రదేశములలో 3 ఎకరములు ఈ పద్ధతినుండి మినహాయింపబడవలెనని ప్రభుత్వమును ఆయన అభ్యర్థించారు.

ఇటీవల హైదరాబాదు రవీంద్ర భారతిలో నాట్యవిద్యాలయ రిపర్టరీ బృందం ప్రదర్శించిన "మృచ్ఛకటిక" నాటకంలో చారుదత్తుడు కడపారిగా కుమారుణ్ణి ముద్దాడుతున్న దృశ్యం. చిత్రంలో చారుదత్తుడు (వి. ఆర్. కృష్ణ), మైత్రేయుడు (చంద్రశేఖరం), కుమారుడు రోహసేనుడు (రఘురాం)

యుద్ధ రంగంనుంచి:

శతఘ్ని దళ ఆదేశిక కేంద్రంలో ఒకరోజు

అగ్రశ్రేణిప్రాంతంనుంచి, సెప్టెంబరు 9

శతఘ్ని దళ ఆదేశిక కేంద్రంవద్దకు భారత సైనిక పరిశీలకులు వెళ్ళేసరికి సమీపంలో పాకిస్తాన్ దళాలు వేల్చిన రెండు గుండ్లు వచ్చిపడ్డాయి. అక్కడి ఆదేశకోద్యోగి వెన్వెంటనే వైర్‌లెస్ పెట్టు తీసుకొని సైనిక పరిశీలకులో ఏదో చెప్పాడు. అంతే,మన శతఘ్నులు వేగిలాయి. అతివేగంతో గుళ్ళు గాలిలో దూసుకుపోయి శత్రు స్థావరంపై పడ్డాయి. కొద్ది సేకనులలో పరిసరాలు కొండలు ప్రతిధ్వనించాయి. ఆదేశకోద్యోగి "మరోసారి" అని మళ్ళీ ఆదేశించాడు. తుపాకులు మళ్ళీ పేలాయి. ఆ కేంద్రం దళవాయి ఈ "యియర్ ఫోన్" అలా ఉండగానే సిగరెట్టు ముట్టించాడు. "ఇక వాళ్ళకి బుద్ధివస్తుంది" అని నెమ్మదిగా అన్నాడు.

"ఏమిటా మాటల" అర్థం అని అడగగా ఆయనిలా జవాబిచ్చాడు. "పాకిస్తానీ" శతఘ్ని దళాలు మన సైనికులను చికాకు పెట్టగోరితే ఏమి చెయ్యాలో, కిక్కురుమనకుండా ఉండటానికి వారినెలా శిక్షించాలో మాకు బాగా తెలుసు. మేము వారికి గట్టిగానే బుద్ధిచెపుతాము. ఇప్పుడు మేము చేసిన పని ఫలితం తరువాత మీకు తెలుస్తుంది". ఆయన చెప్పినట్లే జరిగింది. ఇక ఆరోజంతా పాకిస్తానీ శతఘ్నులు కిమ్మనలేదు. మన శతఘ్నులు వారికి బాగా బుద్ధిచెప్పి వుంటాయి.

ఇలా స్థావరాన్ని కాపాడుకుంటూ అవసరమైనప్పుడు శాల్పులు జరుపుతూ ఉన్న మన దళాలు కొత్తగా ఆయుధ సామగ్రి, హెచ్చుగా సైనిక దళాలు రావడంతో వారి ముఖాలలో ఎంతో ఆనందం ద్యోతకమయింది.

విధి నిర్వహణకునిద్ధంగావున్న సైనికులు చాలామందివచ్చారు. రాత్రంతా మన శతఘ్నులు పాకిస్తానీ స్థావరాలపై శాల్పులు జరిపాయి. శత్రు స్థావరాలపై దాడిచేస్తున్న మన వీర సైనికులకు శతఘ్నులు పూర్తి మద్దతు నిచ్చి తోడ్పడ్డాయి.

ఐ. ఎ. ఎఫ్. కాన్‌బెరా విమానాలు తూర్పుపాకిస్తానులో ధాకా, చిటాగాంగ్, జస్సోర్, లాల్మోనిర్ హాట్ మీద దండయాత్రలు జరిపాయట.

ఈ వాహ రంగంలో భారత సైన్యాలు, పాకిస్తాన్ భూభాగం నుంచి తరిమికొట్టబడ్డాయట.

ఉ. ఐ.ఎ.ఎఫ్. లో యుద్ధనిర్వహణకు వినియోగపడే విమానాలలో ఐదింట ఒక వంతు పాకిస్తాను ధ్వంసం చేసిందట.

ఇవన్నీ కూడా కేవలం శుద్ధాబద్ధాలు. కరాచీమీదగానీ, తూర్పు పాకిస్తాను నగరాలు వేటిమీదగానీ ఐ.ఎ ఎఫ్. విమానాలు బాంబులు వేయలేదు. పాకిస్తానులో ఎక్కడా భారత పారాట్రూపర్లను దించటం జరగలేదని శ్రీ శాస్త్రి నిన్నను గూడా చెప్పాడు. వాహ రంగంలో ప్రతిఘటన అధికంగా వున్నప్పటికీ భారత సేనలు క్రమక్రమంగా ముందుకు పురోగమిస్తున్నాయి. భారత విమానదళంలో ఐదో వంతు నాశనం చేశామని పాకిస్తాను నిజముగా నమ్మినట్లయితే, పాకిస్తాను పగటికలలో ఇదొకటని చెప్పక తప్పదు.

—చంచల్ సర్కార్

చైనా ఉద్ధృతం పట్ల సింహళ పత్రికల విమర్శ

కొలంబో, సెప్టెం 19

సిలోన్‌లో శ్రీమతి సిరిమావో బండారు నాయకే ప్రధానిగా ఉన్నప్పుడు 1962లో కొలంబో సమావేశం ద్వారా శాంతికృషిచేసిందని ఇప్పుడు చైనా దురాక్రమణలక్ష్యంతో ఇచ్చిన అల్టిమేటం ఫలితంగా ఏర్పడిన తీవ్ర పరిస్థితిని సిలోన్ ఎంతో ఆందోళనతో పరిశీలిస్తూ ఉందనీ సిలోన్ వార్తాపత్రికలు నేడు ప్రకటించాయి.

చైనా అల్టిమేటంపై సిలోన్ ప్రభుత్వవర్గాలు వెంటనే తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చలేదు. కాని ప్రభుత్వానికి సుముఖంగా ఉన్న వార్తాపత్రికలు చైనా చర్యను వ్యాఖ్యానిస్తూ చైనా తనవైదేశిక నీతిదారా ప్రపంచము అసహ్యించుకొంటున్న విధానాలనే ప్రదర్శిస్తున్న ధోరణి స్పష్టమవుతున్నదని అభివర్ణించాయి.

ఆరు కొలంబో రాజ్యాలలో ఒకటయిన సిలోన్‌కు భారత ప్రభుత్వం చైనా అల్టిమేటం విషయం తెలియజేసింది. కాని చైనా తన అల్టిమేటం వ్యవహారాన్ని సిలోన్‌కు ఇంతవరకు తెలియజేసినట్లు తెలియరాలేదు.

ఇప్పటి ప్రధాని డడ్లీ సేనానాయకే నాయకత్వానగల రాజకీయ పార్టీ ఇంకా ఇతర ఏడు పార్టీలు కూడా గతంలో ఇండియాపై జరిగిన చైనా దురాక్రమణను ఖండించిన ఉదంతాన్ని ఇక్కడ దౌత్యవర్గాలు జ్ఞప్తికి తెస్తున్నాయి.

సమితి సర్వ ప్రతినిధి సభకు భారతప్రతినిధి వర్గం

సర్దార్ స్వర్ణసింగు నాయకత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఈనెల 20న ప్రారంభం కానున్న ఐక్యరాజ్యసమితి 20వ సర్వ ప్రతినిధి సభకు హాజరయ్యే భారతప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ నాయకత్వం వహిస్తారు. సభ గురు పర్యాన్నాయ ప్రతినిధుల్లో ఆంధ్ర ఎం. పి. శ్రీ తిరుమలరావు కూడా ఒకరు- మరో ఆయిదు గురు సలహాదార్లు. ఒక సైనిక సలహాదారు, ఒక పౌర సంబంధాల సలహాదారు కూడా ప్రతినిధివర్గములో ఉన్నారు.

ప్రతినిధివర్గ సభ్యులు వీరు:

సర్దార్ స్వర్ణ సింగు, ఎం. పి. చాగ్లా, జి. పార్థసారథి (సమితిలో భారత ప్రతినిధి), కాశ్మీర్ మంత్రి సయ్యద్ మీర్ ఖాసిం, ప్రస్సెల్స్‌లో భారత రాయబారి శ్రీ కె. బి. లాల్, ప్రత్యామ్నాయ ప్రతినిధులు: శ్రీ తిరుమలరావు, బెర్నేలో భారతరాయబారి శ్రీ వి. సి. త్రివేది, న్యూయార్క్‌లోని భారత కాన్సుల్ జనరల్ డా॥ ఎస్. గుప్త సమితిలో భారత కౌన్సిలర్ శ్రీ బి. సి. మిశ్రా, సలహాదార్లు: కాశ్మీర్ ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ యస్. కె. భట్టాచార్య సి. గు, ఐ యస్. ధాధా, సి ఆర్. ఘరేఖాన్, యస్. కె. సింగ్, సైనిక సలహాదారు లెఫ్టినెంట్ కర్నల్ కె. కె. దస్తూర్ పౌర సంబంధాల సలహాదారు శ్రీ కె. బి. టాండన్.

చైనా అల్టిమేటం దృష్ట్యా భారత దేశానికి సైనిక సహాయం

అమెరికాతో చర్చలకు బ్రిటిష్ మంత్రి పయనం

లండన్, సెప్టెంబర్ 19

భారత-పాకిస్తాన్ సంఘర్షణకు సంబంధించిన సమస్యలను అమెరికాతో చర్చించుటకు ప్రముఖ బ్రిటిష్ మంత్రి జైల్లెస్ హేగ్స్ మరొక ప్రముఖఉన్నత ఉద్యోగి నేడు వాషింగ్‌టన్ వెళుతున్నారు.

చైనా అల్టిమేటం దృష్ట్యా, తిరిగి భారతదేశానికి ఆయుధాలను సరఫరా చేసే విషయం వీరు చర్చిస్తారని బ్రిటిష్ పరిశీలకులు భావిస్తున్నారు.

.....

దౌర్జన్యం, విద్రోహం జరిపించింది పాకిస్తాన్

నైజీరియా పత్రిక తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 91

నైజీరియాలో "సంజే ఎక్స్‌ప్రెస్" అనే పత్రిక యునైటెడ్ నేషన్సు తీర్మానాలను పాకిస్తాన్ పాటించలేదని విమర్శించింది. "ఇంకేశాక శ్మీరులో ఐదింట రెండు వంతులు పాకిస్తాన్ తన అధీనములో ఉంచుకుంది. శ్మీరులో భారత దేశానికి చెందిన భాగములో దౌర్జన్యాలు, విద్రోహచర్యలు ప్రోత్సహించింది. పాకిస్తాన్" అని వ్రాసింది.

శ్మీర్‌లో తిరుగుబాటు ఆగుతున్నదని పాకిస్తాన్ చెప్పేమాటలు శుద్ధ అబద్ధాలని విమర్శిస్తూ, అపత్రిక ఇలా వ్రాసింది. "శ్మీర్‌లో భారత దేశానికి చెందిన ప్రాంతంలో ఎక్కడా శ్మీరీలు శిక్షణము తిరుగుబాటు చేయలేదని పరిస్థితులు స్పష్టముగా చూచినవచ్చినవారే చెప్పినట్లుగాపత్రిమ దేశాలలోని పత్రికలలోనూ అమెరికన్ పత్రికలలోనూ వార్తలు ప్రచురించబడినాయి. గెరిల్లా యుద్ధములో శిక్షణ పొందినవారు మాత్రమే అక్కడ కనిపించారు. స్టెన్‌గన్స్, మెర్టార్లు, గ్రెనేడ్లవంటి ఆధునిక ఆయుధాలు వీరివద్ద ఉన్నాయి. ఈ ఆయుధాలన్నీ పాకిస్తానే వీరికి సప్లయి చేసిందనడంలో ఎటువంటి సందేహ మూలేదు."

దాడిచేయదలచిన చైనాకు కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిక

విజయవాడ, సెప్టెం 19

భారత దేశం మీద దాడిచేయయత్నిస్తున్న చైనాను హెచ్చరిస్తూ, భారత కమ్యూనిస్టు మితవాదవర్గ ఆంధ్రశాఖ కార్యదర్శివర్గం వారొక పత్రికా ప్రకటన చేశారు.

చైనా అల్టిమేటాన్ని కట్టుబాట్లు లేని రాజకీయ ప్రాబల్యం లక్ష్యానికి ఉదాహరణగా చెప్పవచ్చని ఈ ప్రకటన స్పష్టం చేసింది.

పాకిస్తానుకు సహాయంచేసే తలంపుతోనే చైనా ఈ అల్టిమేటంను ప్రకటించిందని, చైనా భూభాగములో భారత దేశం సైనిక స్థావరాలను నిర్మించటం దురాహ్వానమని ఈ ప్రకటన పేర్కొన్నది.

రక్షణకృషికి ప్రజలతోడ్పాటు: విరాళాల వసూళ్లు

వివిధ సంస్థల ముందంజ

హైదరాబాదు, సెప్టెం 19

ఆంధ్రప్రదేశ్ పంజాబీ మహావారు హైదరాబాదు, సికింద్రాబాదు, భాగ్యనగర్ రైల్వేస్టేషనులవద్ద యుద్ధము జరుగు ప్రదేశములకు ప్రయాణముచేయు మన జవాన్లకు ఉచితముగా తేనీరు, బిస్కెట్లు,సప్లయి చేయు స్టాలీనులు ఏర్పాటు చేస్తున్నారు. ఇవి ఒకటిరెండు రోజులలో సప్లయి ప్రారంభిస్తాయి.

హైదరాబాదు స్టేషను స్టాల్ కంట్రాక్టరు శ్రీ టి. వెంకటయ్య వీరు స్టాలీనులు ఏర్పాటు చేయుటలో తగు సహకారము చేస్తానని హామీ ఇచ్చారు. తాను ఉచితముగా తేనీరు సప్లయి చేయుటకు ఒప్పుకున్నారు.

సికింద్రాబాదు, భాగ్యనగర్ స్టేషన్‌ల కంట్రాక్టర్లతో కూడా సంప్రదించి ఇట్టి ఏర్పాట్లే చేయగలమని వీరు అశిస్తున్నారు.

మనజవాన్‌ల కుటుంబాల సంక్షేమార్థము వీరు 10,000 విరాళమిచ్చామని అప్పుడే తీర్మానించారు.

హోంగార్డుల శిక్షణ

హైదరాబాద్, సెప్టెం 19

1965 సెప్టెంబర్ 22వ తేదీనవిజయనగర్ కాలనీలో శాస్త్రీయముగా ఎన్నిక చేయబడిన హోంగార్డులందరికీ 1965 సెప్టెంబర్ 22వ తేదీ ఉదయం 6-30 గంటలకు విజయనగర్ స్పోర్టింగ్ మైదానంలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించబడుతుంది.

తెలుగు భాషకు తొలి ఐరోపీయ నామం "జెంటూ"

హైదరాబాదు, సెప్టెం 19

తెలుగు భాషకు, తెలుగు వారికి ఐరోపీయులు పెట్టిన తొలి పేరు "జెంటూ" ఈ పదం పోర్చుగీసు భాషలోనిది. దీని అర్థం మర్యాదస్తుడు అని. తెలుగు భాష మధురమయిన భాషగా గుర్తించి అధ్యయనం చేసిన మొదటి ఐరోపీయుడు ఎ. కాంప్‌బెల్. ఆయనే ఈ భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్టు అన్నాడు.

ఈ విషయాల్ని యు జి.వి. ప్రొఫెసర్ శ్రీఎస్. వెంకటరావు ఉస్మానియా యూనివర్సిటీ, అధ్యక్షులై యూనివర్సిటీల సంయుక్తాధ్యక్షుల సమక్షాన జరిగిన తెలుగు వ్యాకరణ సిద్ధాంతాల సెమినార్‌లో కేవర్ చదువుతూ వెల్లడించారు.

కాల్పుల విరమించుమని మరొకసారి అరబ్బు దేశాల విజ్ఞప్తి

కాజాబ్లాంకా, సెప్టెంబరు 10

ఐక్యరాజ్యసమితి తీర్మానానుసారం భారత పాకిస్తాన్ దేశాలు పోరాటాన్ని విరమించాలని పన్నెండు అరబ్బు దేశాలు విజ్ఞప్తిచేశాయి.

ఐదురోజుల పాటు జరిగిన అరబ్బు రాజ్యాధినేతల సమావేశం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విజ్ఞప్తిని చేశారు.

ఒకరి దేశపు అంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యంకలిగించుకోకూడదని పత్రికల్లోను, రేడియోలలోనూ విమర్శలు చేయకూడదని వీరు తీర్మానించారు. ఈ తీర్మానం అరబ్బు దేశాల మీద వెత్తనం చేస్తున్నదన్న వాదంతో ట్యూనీషియా ఈ సమావేశంలో పాల్గొనలేదు.

అల్యూమినంకండక్టర్స్ కార్మికులతో సాలుగేండ్ల ఒప్పందం

హైదరాబాద్, సెప్టెం 19

మన దేశపు అన్ని ప్రాంతాలకు ఇతర దేశాలకు కేబుల్‌లను కండక్టర్లను భారీగా సరఫరా చేసే అల్యూమినం కండక్టర్స్ మేనేజ్‌మెంటు మరియు కార్మికులమధ్య చాలు సంవత్సరాలకాలానికై చేసుకున్నఒప్పందం ఈ సంవత్సరం అక్టోబర్ మొదటితేదీ నుండి అమలులోనికి వస్తుంది. ఇది కార్మికులకు సరవమైన వేతనాన్నిచేసే వ్యయసూచికను అనుసరించి కరువు భత్యాన్ని ఉత్పత్తినిబట్టి బోనస్సూహక భృతిని ఇతర సౌకర్యాలను కలుగచేస్తున్నది.

ఈఒప్పందాన్ని అనుసరించినమ్మెలు పని మానగిరంపు వాకౌట్లకు ఈనాల్గు సంవత్సరాలకాలంలో అవకాశం ఉండదు. రెండు సంవత్సరాలకింద ఏర్పరచబడిన ఈ పరిశ్రమ సోదిలరేటియా వెస్టు ఇండీస్ థాయిలాండ్ విలోన్ అన్నిరకాల అల్యూమినంకండక్టర్లను ఇన్సులేటెడ్ అల్యూమినం కేబుల్‌లను సరఫరా చేస్తున్నది. హైదరాబాదులోగల ఈ పరిశ్రమయూనిట్ పైరు, 80 లక్షల పెట్టుబడి పెట్టబడినది. ఈ ఒప్పందంకింద సాధారణకార్మికుడు. వేతనం రు. 150 నుండి రు. 300 వరకు పెంచుకునే అవకాశంకలదు. ఈ పరిశ్రమయూనిట్లు కుంబా (కేరళ) హీరాకుండ్ (ఒరిస్సా)లలో కలవు. అచటగూడా పనివారలతో ఇట్టి ఒప్పందాలే చేసుకోబడినవి.

నిలిపివేయబడినవి. తర్వాత ప్రకటిస్తాబడును అని కళాశాలనుండి తెలియజేయబడినది. ఇంతవరకు ఫలితములులేవు ఈసెప్టెంబరు 20వ తేదీ పరీక్ష కట్టుటకు ఆఖరుతేది అని తెలిపినది. అటు తప్పుతో ఇటు ప్యాపుతో తేల్చక శిక్షకుల వర్గమ్ లాగ మమ్ము ఇరుకాధి చుట ఇటు ఆంధ్ర పారస్వత పరిషత్ వారికిగాని అటు డైరెక్టరేటు వారికిగాని భావ్యముకాదు.

డి. పి. ఐ. వారి ఈట్రైనింగ్ విద్యుమావళి ఇందు మా డిప్. ఓ. ఎల్. వారికి ప్రవేశము లేకపోవుటచే ఫలితములు అపు చేయబడినవని తెలిసినది. ఈ విషయము తెలిసికూడ సమ్మెలను పరిషత్ వారు కళాశాలలో చేర్చుకొనాలము ధనము, వ్యయము చేయుంచి చివరికి ఇట్టి గతిని పట్టించుట మిగుల శోచనీయము.

ఏదో ఒక విషయము [illegible] నిలిపివేసినట్లయితే మేము ఫీజుకట్టుటకు సంతోషము మించిపోవును. దానివలన [illegible] ఎందుకూపనికిరాని వారికి తప్పుడు చేయుటమేగాక ఉద్యోగములో ఉన్న వారికి ఇంకా మెంట్లు అవివేచనలకు ఆర్థిక ఇబ్బందులకు గూడా గురిచేయవలసి వచ్చుచున్నది.

కావున తక్షణమే మా ఫలితముల నిలిపివేత విషయములో ప్రభుత్వము చర్య తీసుకొని మాకు తగు న్యాయం చేకూర్చవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
"విద్యార్థిబృందము"

లేఖావళి

మహబూబునగరం జిల్లా సెంట్రల్ లోకల్ లైబ్రరి దుస్థితి

ఆర్యా!

మా జిల్లాకేంద్రంలో రాష్ట్రలోకల్ లైబ్రరి అధారిటీస్ ఆధ్వర్యమున నిర్వహింపబడుచున్న గ్రంథాలయం ఒకటుంది. దాని దుస్థితి చదువులోవాలని ఉన్నవానికి-విచారం కలిగిస్తోంది. గ్రంథాలయం ఒకమంచి భవనములో ఏర్పాటైఉన్నది, కాని దానిలో పుస్తకముల విభజన అమర్పు మొదలయిన విషయాలేమీ కన్పించవు అన్ని శాఖలకూ, అన్నిరకాలకూ సంబంధించిన పుస్తకాలు కలగాపులగంగా అల్మారాలలో, రాక్స్‌లో పడిఉంటాయి. ఏదయినా పుస్తకం అవసరమైతే దాన్ని వెతుక్కోటానికి ఇమ్మనుకూడా సాధ్యం కాదనడంలో అతిశయోక్తి లేదు. పుస్తకాలన్ని పట్టికలుగా రిజిస్టర్లలో నామ మాత్రానికే వ్రాయబడి ఉన్నాయి. ఆ వ్రాతయినా అందరికీ అవగాహన అయ్యేట్లు లేదు. ఫలానా పుస్తకం కావాలంటే దాన్ని తీసి యిచ్చేవారూలేరు. అక్కడున్న సిబ్బందిలో ఎవర్నయినా అడిగితే మనల్ని వెతుక్కోమంటారే కాని వారేమీ సాయపడరు. ఈ విషయము గ్రంథాలయ కార్యదర్శిగారితో మనవి చేసుకుందామంటే ఆయన ఎప్పుడూ అక్కడ కన్పించరు-

లైబ్రరీలో ఉన్న అవ్యవస్థకు కారణము సెక్రటరీకి. మిగిలినవాళ్ళకిమధ్య ఉన్న భేదాభిప్రాయాలే కారణమని చూచాయగా తెలియవచ్చింది. ప్రభుత్వమునుండి లభించే గ్రాంటుల్ని కార్యాగ్రంథాలయాలకూడా సరిగా అందించకుండా అందరినీ మభ్యపెట్టి సెక్రటరీ దుర్వినియోగ పరుస్తున్నాడని సారాంశంగా తెలిసింది. ఈ విషయంలో నిజమెంతో అబద్ధమెంతో లోకల్ లైబ్రరీ అధారిటీస్ వారు ఆడిట్ పార్టీ నొకదానిని సమర్థమయినదానిని నియమించి విచారణ జరిపిస్తే స్పష్టమవుతుంది.

గ్రంథాలయంలో ఒక రేడియో కూడాఉంది. అది మోగిగా విన్నవాళ్ళే అరుదు. సాయంత్రము వార్తలు విందామంటే దాన్ని ఉపయోగించరు. తుణ తుణం ఏం జరుగుతుందో తెలుసుకోవలసిన ఈ అత్యవసర పరిస్థితుల్లో రేడియో గొంతు-అందులో పబ్లిక్ రేడియోగొంతు-ఈ విధంగా నొక్కివేస్తే స్వంతరేడియోలు లేని ప్రజలకిక అన్యథా శరణం శూన్యమ్. సెక్రటరీగారు పై అధికారులను తేలికగా కన్నుగప్పే చాకచక్యం కలవారనీ దాని మూలాన్నే ఆయన నియంతృత్వాన్ని చలాయించగలుకున్నారని వినికిడి. అల్మారీలలో రాక్స్‌లో పుస్తకాలు రెక్కలు విరిగిన పక్షుల్లాగా దిక్కులేకుండా పడివుంటాయి. ఎవరేమి తీసుకుపోయినా అడిగే దిక్కులేదు. ఎవరికే పుస్తకం ఇచ్చారో, ఎవరేపుస్తకం వాపసు చేశారో సూచించే రికార్డులుకూడా క్రమంగా ఉన్నట్లు కన్పడవు. పుస్తకాలను బైండుచేయించి పాడుకాకుండా ఉంచటం లైబ్రరీ అధికారుల ధర్మాల్లో అవశ్యమైందికాదా? పుస్తకాల పై ఉన్న బిలువలూ, రికార్డులలో ఎంట్రీ చేసిన బిలువలూ లైబ్రరీ సెక్రటరీ, మిగిలినసిబ్బందికి మల్లేనే ఒకదానిలో ఒకటి పోలికవి చటం లేదు ఈ గందరగోళ మేమిటో?

సెక్రటరీ ఉద్దు పుస్తకాలు, అందులోనూ ఇస్లాం మతసంబంధమైనవి మాత్రమే తెప్పిస్తారనీ, మిగిలిన భాషా పుస్తకాలవిషయంలో తప్పుడు రసీదులుపుట్టించి సర్దుబాడనీ ఇత్యాది విషయాలు అక్కడున్న వాళ్ళు మాట్లాడుకోవడంవినటం తటస్థించింది. లోకల్ లైబ్రరీ అధారిటీవారు ఈ విషయమైనమార్గమైన చర్య తీసుకుని దేశాభ్యుదయానికి తారకులౌతారని అశిస్తున్నాను.

భవదీయుడు
ఒక మహబూబునగరం పౌరుడు

"తెలుగుపండిత శిక్షణసర్టిఫికెట్టు పరీక్షాఫలితముల నిలిపివేత"

ఆర్యా!

26-7-65 నాడు పై పరీక్షాఫలితములు తెలుపబడినవి. అవి ఎంతమందికి సంతృప్తిని కలిగించినవనుమాట అటుంచి 'ఫెల్ హెల్డు' చేసిన వారి విషయము ప్రస్తుతము ఆలోచించ వలసిన ప్రధాన అంశము. అందులో డిప్ ఓ. ఎల్ విద్యార్థులయొక్క ఫలితములు

నేడే చూడండి:

హైదరాబాద్ మూవీస్, అవార్డ్ విన్నర్

కీలు బొమ్మలు

రాహత్ మహల్ - ముషీరాబాద్

నేడు రెండాటలు: 8-0, 6-30

నేడే చూడండి నేడే చూడండి

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ అర్టు:

* దేవత * (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళీ ఝాన్సీ ది డాగ్, కంగర.

సాగర్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 12-00, 3-30, 6-45.

— వాణి రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి



దీపక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

ఉ॥ 11-0, 2-30, 6-30

నటరాజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

1-00, 4-30, 8-00

మరియు రామా-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

నేటినుండి గురువారం వరకు

ఉ॥ 10-0కు ప్రత్యేకఆటలు

దొంగ నోట్లు

తా॥ శివాజీగణేశన్, బి. సరోజాదేవి

కమల్ - హైదరాబాద్

నేడే చూడండి

ప్రమోద్ ఫిల్మ్స్:

"జిద్ది"

(ఈస్టుమన్‌కలర్)

సంగీతం: ఎస్. డి. బర్మన్

తా॥ జాయ్‌ముఖర్జీ, అప్రాపారేక్ మహమూద్, సుభాషోత్సే, ధుమల్

అలంకార్

సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

12-30, 3-30, 6-30

11 వ సంయుక్త వారం

శ్రవణపేయమైన పాటలతో నిండిన అద్భుతాకర్షణీయ చిత్రం

ఎస్. ముఖర్జీస్:

"లీడర్"

టెక్నికలర్, ఫిల్మాలయస్కోప్

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతీలాల్

దర్శకత్వం: రామ్‌కుమార్ సంగీతం: నౌషాద్

నౌరంగ్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ఆటలు: 1-30, 4-45, 8-00

— ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

వినోదాత్మకమైన ఉత్తమ కుటుంబగాథా చిత్రం.

గోకుల్ ఆర్ట్ థియేటర్స్:

విశాల హృదయాలు (తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య, హేమలత, రేలంగి, గిరిజ, నాగభూషణం, చలం, మాతనవటి చంద్రకళ.

నిర్మాత: డి. కృష్ణమూర్తి దర్శకత్వం: బి. ఎస్. నారాయణ

సంగీతం: టి. వి. రాజు

దిల్‌షాద్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 10-30, 2-30, 6-30

మరియు శ్రీనివాస్—వరంగల్ అశోక్—నిజామాబాద్

—ఈస్టిండియా రిలీజ్

24-9-65 శుక్రవారం మ॥ 12-30కు

ప్రారంభం

అంతర్జాతీయ అత్యద్భుత సాహస కృత్యాలుగల చిత్రం.

హాంగ్ కాంగ్ హాట్ హార్బర్

(ఈస్టుమన్ కలర్ అండ్ స్టీరియోరమ)

(వయోజనులకు మాత్రమే)

తా॥ బ్రాడ్ హారిస్, మారియన్ కుక్, హోరెస్టు ఫ్రాంక్, డామినిక్ బాషెరో.

జమ్‌ఖుద్ మహల్

హైదరాబాద్ (పూర్తి ఏర్‌కండిషన్డు)

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-00, 6-00, 9-00

ఆటల వేళలలో అడ్వాన్సు బుకింగ్.

హన్స్ పిక్చర్స్ రిలీజ్

దేశరక్షణకు రాష్ట్రీ ప్రజల ముందంజ

హైదరాబాదు, సెప్టెం 19

వరంగల్‌లోని పాఠశాల-కళాశాలల విద్యార్థులు సామూహిక ప్రదర్శనలు జరిపి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ క్లిష్టపరిస్థితిలో శాంతిశాంతి పక్షుత్వానికి అండగానిలిచి పాక్ దురాక్రమణను అంతమొందించడానికి సంసిద్ధులమని విద్యార్థులంతా దీక్షపూనారు.

తెనాలిలో ముస్లింల సభ

తెలినాలిటవున్ యింతా చుట్టుప్రక్కలవున్న గ్రామాలలోని మహమ్మదీయులు ఇక్కడ నేడు ఒక బహిరంగ సభ జరిపి పాక్ దుండగాన్ని కఠినంగా విమర్శించారు. మాతృదేశ రక్షణకు తాము సర్వస్వం అర్పించడానికి సంసిద్ధులమని ప్రభుత్వానికి వీళ్ళు హామీ ఇచ్చారు. ఆ తరువాత అన్ని రాజకీయ పక్షాల బహిరంగసభ ఒకటి జరిగింది పాక్ దురాక్రమణను ఖండిస్తూ తీర్మానము చేయబడింది. శాంతా ప్రజలంతా సైనికుల సంక్షేమనిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వవలసిందని సభ విజ్ఞప్తి చేసింది.

ఆర్. టి. సి. కార్మికుల సంఘం విరాళం

ఆర్.టి.సి. ఉద్యోగులందరు తమ ఒక్కరోజు వేతనాన్ని మొత్తముగా 50 వేల రూపాయలను దేశరక్షణనిధికి విరాళంగా ఇస్తున్నారని కార్మిక సంఘం నేడు ప్రకటించింది.

ఎ.పి.టి.యు.సి. కూడా తమ అనుబంధ కార్మిక సంఘాల మండి కార్మికుల ఒక్కరోజు వేతనాలను రక్షణనిధికి వసూలుచేయవలసిందని విజ్ఞప్తిచేసింది.

విశాఖపట్నం జిల్లా పరిషత్తు చైర్మన్ రక్షణ నిధికి 501 రూపాయలను విరాళంగా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘమువారు పాకిస్తాన్ దురాక్రమణ దృష్ట్యా ఏర్పడిన క్లిష్టపరిస్థితులలో వారి సంఘ సభ్యులందరూ హోంగార్డులుగాచేరి పౌర రక్షణ చేయవలెనని, రక్తదానము చేయవలెనని వారిని అభ్యర్థించారు.

దేశరక్షణ నిధికి ఒక దినము జీతము విరాళంగా ఇవ్వవలెననికూడా వారిని అభ్యర్థించారు.

హైన సేవాసంఘం

హైన సేవాసంఘపు కార్యనిర్వాహకవర్గమువారు దేశరక్షణనిధికి ఇంట నగరములలోని హైనులనుండి 20,000 రూపాయలు విరాళముగా వసూలు చేయ తీర్మానించారు. సంస్థల ద్వారా హైనులిచ్చువిరాళములు ఈ20,000లో లెక్కింపబడదు.

రెండు రోజులలో వారు 7000 రూపాయలు వసూలుచేయగలిగారు హైనులందరూ పూర్తిమద్దతును, సహకారమును చూపుతున్నారు.

కమ్యూనిస్టు నాయకుల నిరసన

మిత్రవాద కమ్యూనిస్టు నాయకుడు డా॥ రాజ్‌బహదూర్ గౌర్ చైనా పాకిస్తాన్ దురాక్రమణకు మద్దతు నిచ్చి చైనాకు, భారతదేశ ముప్పకు మధ్య ఒక పెద్దగోడను లేవదీస్తున్నదని విచారమును వ్యక్తపరిచారు.

మొన్నటి దినము తయ్యాధి, పిచ్చి అనుపత్రుల ఉద్యోగుల సమావేశములో మాట్లాడుతూ శ్రీ గౌర్ పై విషయము వెల్లడి చేశారు.

చైనా భారతదేశమునకు వ్యతిరేకముగా వ్యవహరించిన వీరు ప్రపంచ శాంతికి భంగము కలిగించడమే కాక సంఘర్షణ ఇతర దేశములకు కూడా విస్తరింపచేసిన వారగుదురని ఆయన అన్నారు.

పారిశ్రామిక సంస్థల గురించి మాట్లాడుతూ వీరందరూ సైద్ధాంతములుమాని ఐకమత్యముతో దేశరక్షణకు కృషిచేయవలెనని శ్రీ గౌర్ వారిని అభ్యర్థించారు.

యుద్ధ విరాళాల వసూళ్ళు

ఎగ్జిబిషన్ మైదానములో రాష్ట్రీ ముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో హిందీ ప్రచార్ సభ అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీ 1001 రూపాయల చెక్కును యుద్ధ నిధికి విరాళముగా ఇచ్చారు.

హిందీ ప్రచార్ సభ ఉద్యోగులు వసూలు చేసిన మరియొక 257 రూపాయలు కూడా వీరు విరాళముగా అంద చేశారు.

హైదరాబాద్ అగాఖాన్ మండలి వారు 500 రూపాయలు రక్షణ నిధికి విరాళముగా అంద చేశారు.

9 ఏండ్ల బాలుడొకడు తాను పొదుపు చేసిన ద్రవ్యము 5 రూపాయలు రక్షణ నిధికి విరాళముగా ఇచ్చాడు.

వైద్య శాఖ వారి సంసిద్ధత

ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో అవసరమగు ఏ ప్రదేశములో నైనను సేవ చేయుటకు సంసిద్ధులుగా ఉన్నామని రాష్ట్రములో నుండు డాక్టర్ల నుండి నర్సుల నుండి యం. బి. బి. యస్. కోర్సు ఆఖరి సంవత్సరపు విద్యార్థుల నుండి వైద్య శాఖాధికారి కార్యాలయమునకు దరఖాస్తులు విశేషముగా వచ్చి పడుతున్నాయి.

ఇంత వరకు 5 గురు సివిల్ సర్జన్లు, డా॥ దయానందరావు, డా॥ బాబి, డా॥ శంకరరావు విశాఖపట్టణం నుండి మరి ఇద్దరు డాక్టర్లు, 21 మంది సివిల్ అసిస్టెంటు 'సర్జనులు' అనేక మందివోం సర్జనులు, యం. బి. బి. యస్. ఆఖరు సంవత్సరపు విద్యార్థుల నేకులు దరఖాస్తులు పంపారు.

వీటిని గురించి అన్ని విషయములందిన తదుపరి జాబితా నొకదానిని తయారుచేసి, అవసరము వచ్చినప్పుడల్లా కొందరిని యుద్ధ సేవకు పంపగలమని వైద్య శాఖాధికారి తెలియచేశారు.

యుద్ధాలు లేని ప్రపంచ నిర్మాణం

న్యాయకోవిదులు కృషి చేయాలి

వాషింగ్టన్, సెప్టెంబరు 19

"శాసనపాలన ద్వారా ప్రపంచ శాంతి" మహాసభ వాషింగ్టన్‌లో సోమవారంనాడు ప్రారంభమైంది. ఈ ప్రారంభసమావేశంలో అమెరికా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎరల్ వారెన్ ప్రసంగిస్తూ ప్రపంచంలో యుద్ధం అనేది లేకుండా చేయటానికి ఈ మహాసభ తోడ్పడాలన్నారు.

"సకల మానవులూ-స్త్రీ పురుషులంతా శాంతిసామరస్యాలతో నివసించగల శాసనబద్ధ పాలన వ్యవస్థను ప్రపంచము అంతటా ఏర్పరచటంలో తోడ్పడగలిగితే మానవకోటిని వినాశం నుంచి కాపాడగల ఈ కృషి కంటే గొప్పది మరొకటి ఉండదు" అన్నారు జస్టిస్ వారెన్.

అమెరికా అటర్నీ-జనరల్ (న్యాయ శాఖమంత్రి) నికలస్ కాట్జెన్‌బాక్ ఈ న్యాయ కోవిదులందరికి ప్రెసిడెంట్ జాన్సన్ తరపున, అమెరికా ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. "శాంతి పరిరక్షణ కంటే అమెరికా ప్రెసిడెంటుకి ప్రజలకూ ప్రియమైనది మరొకటి లేదు" అన్నారు శ్రీ కట్జెన్‌బాక్.

అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు) ఉభయసభలు ఆమోదించిన ఒకతీర్మానం ఈమహాసభ ప్రతినిధులకు స్వాగతము తెలుపుతూ ఇట్లా పేర్కొన్నది: "అమెరికా ప్రజలు అనేకదేశాల నుంచి ఈ న్యాయమూర్తులకు న్యాయవాదులకు తమ దేశంలో స్వాగతము పలుకుతున్నారు. ప్రపంచశాంతి నిర్మాణంలో ఈ ప్రతినిధులతో వారు చేయికలుపుతున్నారని ఈ కాంగ్రెసు భావిస్తున్నది".

ఇప్పటికి అమలులో ఉన్న సముద్ర జలాల అంతర్జాతీయ శాసనం: దౌత్య అధికారుల ప్రత్యేక అర్హతలశాసనం, తపాల సౌకర్యాల ఎర్పాటు. ప్రపంచ వ్యాప్తవినమానయాన నిబంధనలు వంటి అంతర్జాతీయ శాసనాలను ఉదాహరించి జస్టిస్ వారెన్ ఇట్లా చెప్పారు. "ప్రపంచ రాజ్యాల సముదాయానికి మరింత సమగ్రమైన అంతర్జాతీయ శాసన వ్యవస్థను నిర్మించుకొనటానికి ఇప్పుడు మనకుదృఢమయినపునాదులు ఉన్నాయి".

"మనం అంతా వివిధ రాజకీయ వ్యవస్థలు, మత విశ్వాసాలు, భాషలు కలవారము. మనలో అనేక జాతుల వారమున్నాము. అయినా మనందరిలోనూ ఒకే రకమైన ఆవగాహన ఉన్నది. న్యాయం, సహేతుకం వంటి విశ్వవ్యాప్తసూత్రాలనుంచి ఉద్భవించే అవగాహన ఇది. శాసనపాలన వ్యవస్థకు మూలాధారాలు ఈ సూత్రాలే" నన్నారు అమెరికా ప్రధాన న్యాయమూర్తి.

"ప్రపంచం అంతటా శాసనపాలన వ్యవస్థ ఉండాలన్న దానికంటే మనకు మంచి ప్రయోజనం మరొకటిలేదు. ఎందుకంటే మానవకోటి ముఖ్యంగా కోరుకునే ప్రపంచ శాంతి అనే దానికి శాసనపాలన వ్యవస్థలో శాంతి, భద్రతలు పదిలముగా ఉండే ప్రపంచ సమాజం మూలాధారం" అన్నారాయన.

ప్రపంచ న్యాయస్థానం అధ్యక్షులు సర్ పెర్సిస్పెండర్ (ఆస్ట్రేలియా) ప్రసంగిస్తూ ఈ మహాసభ ప్రతినిధులు ఎంత కష్టమైనా సరే ఎంత శ్రమ పట్టినా సరే ప్రపంచంలో శాసనపాలన వ్యవస్థ విస్తరణకు కృషి చేయాలని అన్నారు.

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ అధ్యక్షులు ఎలెక్స్ శేయ్‌జాన్ లోకి ప్రసంగిస్తూ నేటి పరమాణు యుగములో వస్తున్న మార్పులకుబట్టి ప్రపంచ దేశాలు నైతిక శాసనాల ద్వారా కలిసి పనిచేయాలి. లేకపోతే వినాశం తప్పదు అన్నారు.

"ప్రపంచ శాసన పాలన వ్యవస్థ దినోత్సవ సంఘం" అధ్యక్షులు హార్లు ఫ్లాసన్ (అమెరికా) ప్రసంగిస్తూ ప్రపంచ శాంతి అవసరాలను పెంపొందించటానికీ, ప్రపంచ శాసన పాలన ఉద్యమాన్ని బలపరచటానికీ "ప్రపంచ ధర్మపీఠం" ఏర్పాటు చేయదగునని సూచించారు.

పాక్ సేనానుల పరస్పర విరుద్ధమైన ఆదేశాలు

బందీలుగా పట్టుబడిన సైనికోద్యోగుల వెల్లడి

జమ్మూ, సెప్టెంబర్ 19

రంగంలో పోరాడుతున్న పాక్ సైనికులకు, వారి నాయకులు అనేక తనక ఆదేశాలూ, పరస్పర విరుద్ధమైన ఉత్తర్వులూ యిచ్చి, క్రూరతనముగా వ్యవహరించారనీ, పాకిస్తాన్ సైనికులు, శకటాలూ, ముఖ్యంగా బాల్యవ పాకిస్తాన్ ఆశ్రిత దళం భారత సైన్యం చేతుల్లో చిక్కగా దెబ్బతినడానికి అదే కారణమని, మనకు బందీలుగా చిక్కిన పాకిస్తాన్ సైనికోద్యోగులు తెలియచేశారు

భారతసాయుధ దళాలు పంజాబు మీదకు లంఘించడంతోటే, పాకిస్తాన్ ఉన్నత సైన్యాధికారులు కంగారు పడడం ప్రారంభించారనీ, తమటాంకులు తిరుగులేనివన్న నమ్మకంతోవున్న పాక్ ఉన్నత సైనికాధికారులకూ, భారత సేనల కాల్బలధాటికి అనేక పాక్ టాంకులు కుత్తునియలు కావడంతో, వారి మనోధైర్యం దెబ్బతిని పోయిందని కూడా వారు చెప్పారు.

....—

ప్రజల మానసిక దార్ఢ్యాన్ని నిలపాలంటే మద్యనిషేధం అవసరం

శ్రీ మొరార్జీ దేశాయి విజ్ఞప్తి

లఖ్నో, సెప్టెంబరు 19

దేశం మొత్తంలో మద్యనిషేధాన్ని అమలుపర్చడం చాలా అవసరమని నేడు శ్రీ మొరార్జీ దేశాయి ఉద్ఘాటించారు.

శాగుడు పౌరుల మానసిక దౌర్బల్యాన్ని అధికంచేసి యుద్ధాన్ని గెలిచే అవకాశాలను సన్నగిల్ల చేస్తుందని ఆయన వక్కాణించారు.

శ్రీ మొరార్జీ ఉత్తరప్రదేశ్ మద్యనిషేధసభలకు ప్రారంభోత్సవము చేశారు.

మద్యనిషేధాన్ని అమలు చేస్తే శాగుడు పై ఖర్చు అవుతున్న డబ్బును పొదుపుచేసి ఇతరత్రా పెట్టుబడిపెట్టి రక్షణకృషిని దృఢతరం చేయవచ్చునని శ్రీ మొరార్జీ వివరించారు.

నల్లమందును నిషేధిస్తేనే చైనా శక్తివంతమైన దేశం కాగలిగింది అమెరికా నౌకాదళంలో శాగుడును నిషేధించింది. అతితక్కువగా శాగే ప్రజలుంటే ఆదేశం సౌభాగ్యవంతమవుతుందని శ్రీ మొరార్జీ చెప్పారు.

....×

రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల పనివేళలలో అరగంట హెచ్చింపు

హైదరాబాదు, సెప్టెం 19

ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రభుత్వ కార్యాలయాల పని వేళలు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు నిర్ణయింపబడ్డాయి. ఈ హేల్పాటు తక్షణము అమల్లోకి వస్తుంది. మధ్యాహ్నం 1నుండి 3లోగా అరగంట భోజనపు విశ్రాంతి ఉంటుంది.

4 రోజులు మాత్రమే

అమెరికా బై నైట్

ఈస్టుమన్‌కలర్, పనోరమాటిక్ స్క్రీన్

(వయోజనులకు మాత్రమే)

జమ్‌ఖుద్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

3-00, 6.00, 9-00

తాజా వార్తల చిత్ర ప్రదర్శనం

ఉధాంట్ ఢిల్లీ రాక, పట్టుబడిన పాక్ ఆఫీసర్ల స్టేట్‌మెంట్స్, యుద్ధ రంగాలను గురువారం వరకు చూపించబడును.

—హన్స్ పిక్చర్స్ రిలీజ్

చైనా దుందుడుకు చర్యలకు పాల్పడవచ్చు

బిటన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జీవరాజ్ మెహతా హెచ్చరిక

లండన్, సెప్టెంబర్ 19

భారత-పాకిస్తాన్ వివాదంలో చైనా అనుసరిస్తున్న వైఖరిచూస్తే ఏమైనా సంభవించవచ్చునిపిస్తున్నదని బిటన్‌లోని భారత రాయబారి శ్రీ జీవరాజ్ మెహతా అన్నారు.

సిక్కింమీద దాడిజరిగితే భారత దేశం రక్షణకు పూనుకోవాలన్నసిక్కింరాణి అభిప్రాయాన్ని వీరు బలపరచారు.

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30కు

ప్రత్యేక ఆటలు

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

గుడిగంటలు

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, గిరిజ.

ఆషా టాకీస్

శాలిబండ, హైదరాబాద్

తగ్గింపు రేట్ల పై

7 వ సంయుక్త వారం

ధర్మయుద్ధాన్ని చిత్రీకరించిన మహత్తర పౌరాణిక గాథ

ఎ. జి. ఫిల్మ్స్:

మహాభారత్

(ఈస్టుమన్ కలర్)

తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, జీవన్.

దర్శకత్వ: బాబూభాయ్‌మిస్త్రీ

సంగీతం: చిత్రగుప్త

అశోక్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు:

ఉ॥ 1-30, 4-45, 8-00

రీగల్ - వరంగల్

విజయా రిలీజ్

15 వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

ప్రభాత్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 12-15, 4-00, 7-45 ఆటలు: 4-15, 8-00

రెండు థియేటర్లలో "పాకిస్తాన్ దురాక్రమణ" యొక్క తాజా వార్తా చిత్రం చూపించబడుచున్నది

నేడే చూడండి:

భరణీస్:

చండిరాణి (తెలుగు)

తా: భానుమతి, ఎన్. టి. రామారావు, రేలంగి, కీ॥శే॥ నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు.

బసంత్ టాకీస్-హైదరాబాద్

ఆటల వేళలగమనించండి

ప్రతిరోజు 3 ఆటలు

మ్యాట్నీ 2-45, సా॥ ఆట 5-45, రా॥ ఆట 8-30

కాంప్లిమెంటరీలు చెల్లవు —ఉదయశ్రీ రిలీజ్

నేటిరాత్రి నేటిరాత్రి

త్రినివాస్ మూవీస్

సింగపూర్ నిషా

దర్శకుడు: దాదామిరాసి నిర్మాతలు: సూరవరపు శాస్త్రిరావు, ఎ॥రా కన్నయ్య

తా: శివాజీగణేశన్, బి. సరోజాదేవి, జానకి.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 12-30, 3-30, 6-30

మరియు లక్ష్మి- వరంగల్

—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ పనికి సీల్డు టెండర్లు మొదటి తరగతి కంట్రాక్టర్ల నుండి 8-10-65 మూడు గంటల వరకు తీసుకొనబడును.

పని : వెంకటగిరి గ్రామం, మధిర తాలూకా, ఖమ్మం జిల్లాలో మానవరం వాగుకడ్డముగా ఆనకట్ట నిర్మాణం.

ధరావతు : రూ. 8,500/-
కంట్రాక్టు పద్ధతి: టే. టు.
టెండరు ఖరీదు : రూ. 11.22
దరఖాస్తుల ఆఖరి తేది : 29-9-65
పని పూర్తి చేయు కాలపరిమితి : ఒక సంవత్సరము

(బి. భావనారాయణ)
సూపరింటెండింగ్ ఇంజనీయర్
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్
హనుమకొండ

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
టెండర్ నోటీసు

తేది: 18-9-65

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమీషనర్ కు అడ్రసుచేస్తూ దిగువ సంతకం చేసినవారికి 27-9-1965 సాయం 4-00 గంటలోపు అందజేయవలెను. అట్టివానిని అదేరోజు సాయం 4-30 కు తెరువబడును. ఉద్దేశ్యంగల కంట్రాక్టర్లు 25-9-65 లోపు టెండర్ ఫారములకై నిటీ ఇంజనీర్ కు వ్రాతపూర్వకమైన దరఖాస్తు చేయవలెను.

టెండర్లు అర్థమయ్యేట్లు స్పష్టంగా వ్రాయాలి. తక్కువ టెండర్ అంగీకరించుటకు కమీషనర్ బద్ధుడుకాడు. టెండర్ షెడ్యూల్స్ మున్సిపల్ సెక్రటరీకాళాకుండి పొందవచ్చును. టెండర్ వెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు జతపరుచవలెను.

వ. సం.	పని పేరు	అంచనా మైకం	ధరావతు మైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు
1.	సిద్దంబర్ బజార్, ఫీల్ ఖానాలో ఇంటి నెం. 15-1-424 వద్ద సి. సి. రోడ్ నిర్మాణం (ఎ. బి. సి. తరగతుల కంట్రాక్టర్లు)	22,000/-	550/-	5 నెలలు
2.	ఇంటి నెం. 5-5-56/1 నుండి గాంధీ భవన్ ప్రవారీగోడ అఖరువరకు పోకర్‌మల్ చాల్ మండిలో అస్ఫాల్టు రోడ్ నిర్మాణం.	1,5800/-	395/-	4 నెలలు
3.	మైసారం మార్కెట్ నుండి యూనాని ఆస్పత్రివరకు సి. సి. రోడ్ నిర్మాణం.	12,000/-	300/-	3 నెలలు
4.	ఇ. పి. నెం. 79/22 నుండి ఖోలె సాహెబ్ మత్తాపైపు బి. టి. రోడ్ నిర్మాణం.	11,025/-	276/-	,,
5.	జాక్టర్ బిడూ ఇంటినుండి చిక్కడపల్లి రైల్వే లేన్‌కు మెటల్ రోడ్ నిర్మాణం.	11,000/-	250/-	,,
6.	గల్బల్ గూడలో ఇంటి నెం. 15-3-178 నుండి పాయిగాలా వరకు అస్ఫాల్టు రోడ్ నిర్మాణం.	9,000/-	225/-	,,
7.	వర్కిల్ నెం. 4 లో సి. సి. రోడ్ కటింగ్స్‌ను తిరిగి ఇంపుటకు వస్తువుల సరఫరా.	8,700/-	218/-	,,
8.	గగన్‌మహల్ లో శ్రీ రాజేశ్వరరావు లేఔట్‌లో అస్ఫాల్టురోడ్ నిర్మాణం.	7,886/-	198/-	,,
9.	హుసేన్ సాగర్ లోని హౌస్ లోట్ నెం. 218/1915 రిమోడలింగ్.	7,450/-	186/-	,,
10.	జమిస్తాన్‌పూర్ కుమార్ బస్తీలో సిసి రోడ్ నిర్మాణం.	7,000/-	175/-	,,
11.	దోమల్‌గూడ గాంధీనగర్ లో అస్ఫాల్టురోడ్ నిర్మాణం.	5,000/-	125/-	2 నెలలు
12.	బాలాగంజ్‌లో గౌలిపురా బయటి వైపు ఇంటి నెం. 18-6-997 నుండి మహాంకాళి అలయంవరకు షాబాదు రాయి పరుచుట.	5,000/-	125/-	,,
13.	బాలాగంజ్‌లో ఇంటి నెం. 18-6-802 నుండి 886 వరకు మరియు ఇంటి నెం. 292నుండి 315కు కలిపే సందువరకు షాబాద్ రాయి పరచుట.	4,050/-	102/-	,,
14.	మల్లేపల్లి జఫర్ షా ఆటస్థలములో మొరం మరియు చదును చేయుట.	3,680/-	91/-	,,
15.	లింగంపల్లి సెంట్రల్ ఎక్సైజ్ ఆఫీసు వద్ద సి. సి. రోడ్ నిర్మాణం.	5,000/-	125/-	,,

(డి. గోపాల్ రెడ్డి, బి. ఇ.)
సిటీ ఇంజనీర్

కాశ్మీర్‌లో పాకిస్తానీ విధ్వంసకుల పరిచేత సమర్థంగా నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరస్పరం సంప్రదించుకుంటున్న దృశ్యం.

దేశరక్షణకు అధికోత్పత్తి
కార్మిక వర్గానికి కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెం 19

అనేక ఇబ్బందులను యెదుర్కొంటూ కూడా నిరంతరాయముగా ఉత్పత్తిని కొనసాగిస్తున్న కార్మికుల దేశభక్తిని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రేడియోలో ప్రసంగిస్తూ ఉగ్గడించారు.

పాకిస్తాన్ దురాక్రమణను పరాక్రమోపేతంగా యెదుర్కొంటున్న మన జవానుల ధైర్యసాహసాలను మంత్రి ప్రశంసించారు.

సమ్మెనోటీసుల ఉపసంహరణ, ఆందోళనలూ, ప్రదర్శనలూ దన్న కార్మికుల నిశ్చయం, అదనపు వేతనం కోరకుండానే ఓవర్ టైం పని చేయుటకు సిద్ధ పడడం, దేశరక్షణనిధికి ధారాళంగా విరాళాలుపంపుతూ ఉండటం, కార్మికవర్గ దేశభక్తికి చిహ్నమని మంత్రి అన్నారు.

1962 లో ఏర్పడిన అత్యవసర ఉత్పత్తి కమిటీలను తిరిగి పని చేయించి, ఉత్పత్తి అభివృద్ధిని త్వరితం చేయాలని శ్రీ సంజీవయ్య సూచించారు.

జాతీయ రక్షణ నిధికి విరాళాలు

హైద్రాబాద్, సెప్టెం 19

జాతీయ రక్షణ నిధికి దిగువ తెలిపిన విరాళాలు ముఖ్యమంత్రికి అందాయి.

హైదరాబాదులోని సహకార పారిశ్రామిక వాటికల సభ్యులు, రు. 5,000-00 హైదరాబాదులోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్, రు. 1,000-00, శ్రీ మతి మెహదీ నవాజ్ జంగ్, హైదరాబాదు, రు. 501-00, కటక్‌లోని బారాబతి రాఫిల్ కమిటీ, రూ. 1,500-00, కృష్ణాజిల్లా కైకలూరు పంచాయతి సమితి, రూ. 10,000-00, హైదరాబాదులోని అగ్ని నిర్వాపక దళంశాఖ డైరెక్టరుకార్యాలయానికి చెందినఫయిర్మెన్ శ్రీ అబ్దుల్ గనీ, రు. 5-00, ఖమ్మంలోని ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, రు. 1,000-00, శ్రీ రాజాకరణ్ ప్రసాద్, రు. 1,000-00 అనంతపూర్ జిల్లా కోతకొండకు చెందిన గ్రామీణ వైద్యుడు, శ్రీ పి. నారాయణరెడ్డి, రు. 10-00, కృష్ణాజిల్లా, ఉంగుటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హిందీ పండిత్ శ్రీ ముళ్ళపూడి దత్తాత్రేయ వరప్రసాద్, రు. 16-00, నెల్లూరులోని పి.డబ్ల్యు. డి. యఫ్. జి. గోదాముల నిర్మాణం సూపర్ వైజరు శ్రీ యం. సత్యనారాయణ, రు. 5-00, హైదరాబాదు, సనత్‌నగర్ పారిశ్రామికవాడ, సి. 87, 88 లకు చెందిన శ్రీ జి. యల్. ప్రసాదరావు, రు. 35-00, గ్రామ పంచాయత్ చిందూరు, నిజామాబాదు జిల్లా, రు. 516-00, శ్రీ కె. సుబ్బారావు రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు, ప్రభుని కేతన్, గుంటూరు జిల్లా, రు. 100-00, శ్రీ వారా రాధాకృష్ణమూర్తి, జాతీయ సహాయమండలి పొన్నూరు, గుంటూరు జిల్లా, రు. 25-00, శ్రీ టి. చక్రపాణి, ఉపాధ్యాయుడు, జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, కామారెడ్డి, నిజామాబాదు జిల్లా రు. 25-00, శ్రీ యం. గంగరాజు, ప్రధానోపాధ్యాయుడు, పంచాయత్ సమితి జూనియర్ బేసిక్ పాఠశాల, వేములూరు రు. 10-00, శ్రీ కె. జయభారతలక్ష్మి, ప్రభుత్వ సంగీత, నాట్య కళాశాల, విజయవాడ రు. 5-00, విశాఖపట్నంలోని

లాహోర్ రంగంలో నిస్తబ్ధత
బుర్కీవద్ద శత్రు రక్షణలను భేదించిన మనజవాన్ల నైపుణికి పత్రికావిలేఖరుల ప్రశంస

లాహోర్ రంగం, సెప్టెం 19

లాహోర్ రంచములోని భారత సేనలు తమస్థావరాలను బలపరుచుకొన్నాయి. కాని రంగం అంతటా నిన్నటంత సంరంభము లేదు. అడపాతడపా కాల్పులుమాత్రం జరుగుతున్నాయి.

ఇచోగిల్ కాలువను బలమైన రక్షణ రేఖగా చేసుకొన్న పాకిస్తాన్ బలాలకు అంచనా వేయుటకు కాలువ దాటిమన గస్తీ దళాలు వెళ్లాయి.

లాహోర్ రంగంలోని బుర్కీని సందర్శించిన భారతీయ, విదేశీ పత్రికా ప్రతినిధులు అచ్చటి శత్రు రక్షణను మన జవానులు ఎలా భేదించిందీ చూచారు.

పత్రికా ప్రతినిధులు పరిశీలనలు చేస్తున్న సమయంలో వీరికి 20 గజాల దూరంలో శత్రు ఫిరంగి గుండు పడి, కొద్దిలో ప్రమాదం తప్పింది.

బుర్కీ స్థావరం మన సైనికులవశం కాకపూర్వం శత్రువులతో కాల్పులు జరిపాడు. కాని ఈ ప్రాంతములో వీరి కాల్పుల తీవ్రత బాగా తగ్గిపోయింది మందుగుండు కొరత ఏర్పడడం దీనికి కారణం కావచ్చని భావిస్తున్నారు.

కాల్పులు జరపటంలో శత్రువు ప్రదర్శిస్తున్న అసామర్థ్యం మన జవాన్ల అవహస్యానికి పాల్పడుతున్నది. అందుచేతనే శత్రువు కాల్పులు జరుపుతూ వుంటే గుండ్లు ఎక్కడ పడతాయో తెలుసుకుని పత్రికా ప్రతినిధులకు వీరు సూచనలివ్వ గలుగుతున్నారు.

రక్షణనిధికి నిజామాబాద్ వర్తకుల 21వేల రు. ల విరాళం

నిజామాబాద్, సెప్టెం 19

నిజామాబాద్ బియ్యం ధాన్యం వర్తకుల సంఘంవారు దేశరక్షణనిధికి 21 వేల రూపాలను విరాళంగా ఇచ్చారు. నేడు ఈ మొత్తం రు. ల చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీ యం. యస్. వీర రాఘవన్‌కు అందజేశారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ మొదటిసంవత్సరం విద్యార్థులు, రు. 427-50 హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రు. 5,000-00, శ్రీ బి. యల్. నారాయణ, యింజనీర్ భారత భారీ విద్యుత్సరికరాలఫ్యాక్టరీ హైదరాబాదు, రు. 675-00, రెవరెండ్ ఎస్. పి. పటేల్, హైస్కూలు భాయ్ మానిక్ భాయ్ మన్సెరాభాయ్ జీవినాయ్ భయిర్ దేవాలయం, హైదరాబాదు, రు. 101-00, శ్రీ అన్నె సంజీవయ్య చౌదరి, సాంఘిక కార్యకర్త, మంగళగిరి, గుంటూరు జిల్లా, రు. 200-00, శ్రీ యమ్. వెంకట రంగయ్య రాజకీయ శాస్త్ర మాజీ ప్రొఫెసర్, బొంబాయి విశ్వవిద్యాలయం, నిజాం ప్రాదాదు రు. 30-00, శ్రీ నగరాల లక్ష్మీకాంతశెట్టి జనతా మర్చెంటు, ఆదోని రు 100-00, హైద్రాబాదుఅగర్వాల్ సాయంసైన్స్ కళాశాల విద్యార్థులు రు. 1,555-00, శ్రీ రాజా వెంకట ముత్యంరావు, సర్ దేశముఖ్, ఇంచారం, రు. 1,000-00, శ్రీ మతి డి. దీర్ఘశాంతమ్మ రిటైర్డుటీచరు, ఏలూరు వ. గో. జిల్లా, రు. 10 00, అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థినులు రు. 18-00, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం సమితి ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రు. 20-00, హైదరాబాదులోని విజయనగర్ సంక్షేమ సంఘం, రు. 116-00, శ్రీ ఎస్. కె. సేఠ్, ఐ. ఎ. ఎస్. వి. డబ్ల్యు. డి. డిప్యూటీ కార్యదర్శి రు. 51-00, శ్రీ జీతాలాల్, ఆర్. కైస్వాల్, నారాయణగూడ, హైదరాబాదు, రు. 501-00, అనంతపురము జిల్లా, కళ్యాణదుర్గం జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల 9 వ తరగతి విద్యార్థినులు, రు. 17-00; శ్రీ బల్ల వారాయణ, సేల్స్‌మెన్, సహకార స్టోర్ ఎంపోరియం, మోటకొండూరు, నల్లగొండ జిల్లా, రు 2-11, శ్రీ నందిగారి నాగ శ్రీహరి, కోటనందూరు, తూర్పుగోదావరి జిల్లా, రు. 5-00, శ్రీ మల్లెల శ్రీమన్నారాయణ, గొడుగుపేట, కృష్ణా జిల్లా, రు. 2-00.

వర్తమాన అంశాలు:

1950 వ సంవత్సరపు భారత-సిక్కిం సంధి

1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేవరకూ సిక్కిం బ్రిటిషు సార్వభౌమాధికారం కింద ఉండేది. 1950 డిసెంబరు 5 వ తేదీన గాంగ్‌టాక్‌లో సంతకాలు జరిగిన సంధి ప్రకారం సిక్కిం భారత ప్రభుత్వ రక్షణ సంతంగానే ఉంటోంది సిక్కిం రక్షణ విదేశ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు-వీటికి సంబంధించి భారత ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత వహించింది. వీటిని మినహాయిస్తే అంతరంగిక వ్యవహారాలలో సిక్కిం స్వతంత్రంగానే వ్యవహరిస్తుంది. సిక్కిం రక్షణ బాధ్యతనూ ప్రాదేశిక సమగ్రతనూ పరిరక్షించే బాధ్యతను భారత ప్రభుత్వం వహిస్తుందని అందుకవసరమైన చర్యలను తీసుకునే హక్కు భారత ప్రభుత్వానికి వుందనీ, ముఖ్యంగా, సిక్కింలో ఎక్కడైనా తన దళాలను ఉంచే హక్కు కూడా భారత ప్రభుత్వానికి వుందనీ ఈ సంధి మూడవ నిబంధనలో వుంది.

సిక్కిం ప్రస్తుత పాలకుని పేరు హిజ్ హైనెస్ కుర్లెన్ తోండూ పామ్ గ్యాల్, పి. వి. ఒ. బి. ఇ. "హిజ్ హైనెస్ ది చోగ్యాల్" అనే బిరుదును ఆయన, "హెర్ హైనెస్ ది గ్యాల్మో" అనేబిరుదులు, ఆయనసతీమణికివాడబారు

సిక్కిం రాజ్యంలో అత్యంతోన్నత పదవి పేరు "ప్రిన్సిపాల్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్" (ప్రధాన పాలనాధికారి) ఇప్పుడా పదవిని శ్రీ ఆర్. ఎస్. హోల్డిపూర్ నిర్వహిస్తున్నారు.

భారత ప్రభుత్వానికి గాంగ్‌టాక్‌లో ఒక దౌత్య ప్రతినిధి వున్నారు. ఆయనను "పొలిటికల్ ఆఫీసర్ అంటారు

విస్తీర్ణము, జనాభా

సిక్కిం విస్తీర్ణము 2,818 చ. మైళ్లు 1961 నాటి జనాభా లెక్కల ప్రకారం దాని జనాభా 161,080, వీరిలో నూరింట 75 వంతుల మంది నేపాలీయులు. మిగిలినవారు టిబెటన్‌ల సంతతికి చెందిన లెప్చాలూ, లోధియాలూను. వారి మతం బౌద్ధం.

సిక్కింలో హిమాలయా ప్రధాన పర్వతశ్రేణిలో ఒక భాగం, దక్షిణాభిముఖంగా వెళ్ళే పర్వతశ్రేణులూ ఉన్నాయి. నాతులా కనుమ సముద్రమట్టానికి 15,512 అడుగుల ఎత్తున, జెలెప్‌లా కనుమ 13,254 అడుగుల ఎత్తున, ఉన్నాయి.

సిక్కిం, టిబెట్‌లమధ్య సరిహద్దు, ఉన్నత హిమాలయ పర్వత శ్రేణికి, డోంఖ్యా పర్వత శ్రేణులకూ అనుకుని వుంది. సిక్కిం టిబెట్‌లమధ్య ఈ సహజ సిద్ధమైన, సంప్రదాయ సిద్ధమైన సరిహద్దును బ్రిటన్ చైనాలమధ్య ఒప్పందం ధృవపరిచింది. కలకత్తాలో బ్రిటన్ చైనాల ప్రతినిధులు 1890 మార్చిలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఆ ఒప్పందం తొలినిబంధనలో ఇలావుంది:

"సిక్కింలో టిస్టా నదిలోకి ప్రవహించే జలాలనూ టిబెట్‌లో మోచూ నదిలోకి, ఉత్తరాన ఇతర నదులలోకి ప్రవహించే జలాలనూ వేరుచేసే పర్వత శ్రేణి సిక్కిం టిబెట్‌లమధ్య సరిహద్దుగా వుంటుంది".

1890 నాటి ఈ బ్రిటన్ చైనా ఒప్పందంలోని ఈ నిబంధనను 1904 నాటి బ్రిటన్ టిబెట్ ఒప్పందమూ, 1906 నాటి బ్రిటిషు చైనా ఒప్పందమూ, 1914 నాటి సిమ్లా ఒప్పందమూ ధృవపరిచాయి.

వివిధ సందర్భాలచేత ధ్రువపరచబడిన టిబెట్ సిక్కింల ఈ సంప్రదాయ సిద్ధమైన సరిహద్దును ఉమ్మడిగా భూమి మీద గుర్తించడం జరిగింది. ఈ సరిహద్దు రేఖ తూర్పు భాగాన్ని 1895-1896 లోనూ ఉత్తర భాగాన్ని 1902-1903 లోనూ గుర్తించడం జరిగింది. ఉభయ పక్షాలు ఈ సరిహద్దు రేఖను గుర్తించాయి. అది ఎన్నడూ వివాదాస్పదం కాలేదు. చైనా పటాలలో కూడా ఈ సరిహద్దు రేఖే చూపబడింది. 1959 డిసెంబర్ 26 వ తేదీన పంపిన పత్రంలో చైనా ప్రభుత్వం ఇలా పేర్కొన్నది:

"చైనా సిక్కింలమధ్య సరిహద్దును లాంఛనంగా నిర్దేశించడం జరిగింది. పటాలలో ఎట్టి భేదమూలేదు. దానిపై వివాదం ఎన్నడూలేదు".

నిరీక్షించండి! నిరీక్షించండి!!

మే టి ప్ర ద ర్శ న మ వ స్తున్నది

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్
హైద్రాబాద్

సుభాష్ సర్కస్

1-10-65 నుండి
ఫోన్ నెం: 46012

ప్రకటన

నాక్లయంటు శ్రీమతి ఇ. సరస్వతి భర్త ఇ. పాండురంగం ఫీల్ ఖానా హైదరాబాద్ నివాసి చందానగర్ హైదరాబాద్ (పశ్చిమ) లో గల సర్వే నెంబరు 875/ఎ ఒక ఎకరం ఒక గుంట భూమిని శ్రీ కంది రాజయ్య వారి కుమారులనుండి కొనుటకు ఒప్పందం చేసుకొని కొంతడబ్బు ముట్టజెప్పాడు ఈ భూమిని కొనుటకు తహసీల్ (పశ్చిమ) తగు అనుమతిని గూడా ఇచ్చినది.

ఈ భూమిపై ఎవరికైనా ఎట్టి హక్కు భుక్తము అధికారము ఉన్నచో వారు వ్రాతమూలకముగా తమ అభ్యంతరములు ఆక్షేపణలను తగు ఆధారపత్రములతో సహా 22 సెప్టెంబర్ 1965 లోగా నాకు తెలుపవలెను. లేనిచో ఈ తేదీ దాటినవెంటనే నాక్లయింటు కొనుగోలు ఒప్పందమును పూర్తిచేసుకొని భూమిని రిజిస్టరు చేయించుకొనగలరు. ఆ తర్వాత ఎట్టి ఆక్షేపణలు చెల్లనేరవని ఇందుమూలకముగా తెలుపడమైనది.

ఎం. నరసయ్య బి.ఎ.ఎల్.ఎల్.బి.
18 సెప్టెంబర్ 1965 అడ్వొకేట్
4-8-148, గాలిగూడా, ఫోన్ నెం. 46158 హైదరాబాద్

హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ జూడికేచర్ హైకోర్టులో
(సాధారణ ఒరిజినల్ సివిల్ జూరిడిక్షన్)
ఒరిజినల్ పిటిషన్ నెం: 16/88
లో
కంపెనీ దరఖాస్తు నెం: 179/65
కంపెనీల 1956 చట్టం విషయంలోను మరియు
శాంక్లే వర్క్సు లిమిటెడ్ విషయంలో (లిక్విడేషన్)
అఫీషియల్ లిక్విడేటర్, శాంక్లేవర్క్సు లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
హైదరాబాద్ దరఖాస్తు దారు
దిగువ పేర్కొన్న ప్రకారం - - ప్రతివాదులు

ప్రకటన

దిగువ పేర్కొన్న దరఖాస్తులలోని ప్రతివాదులు మామూలుకోర్సులో నోటీసులు అందనట్టివారు

సి. ఎ. నెం: 179/65 తేది 18-8-65 ప్రకారం హైకోర్టు ఉత్తర్వు ప్రకారం మీకు పత్రికాప్రకటనద్వారా నేరుగా తెల్యజేయుటకు నోటీసు యివ్వనైనది.

పై న పేర్కొన్న దరఖాస్తును కంపెనీ జడ్జి సమక్షంలో 29-10-65 శుక్రవారం ఉ. 10-45 కు విచారణకై నిర్ణయించబడినదని తెలుసుకోగలరు. పై తేదీకి స్వయంగా కాని లేక అడ్వొకేట్ ద్వారా కాని హాజరుకావలెను. లేనియెడల దరఖాస్తు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

కంపెనీ దరఖాస్తు నెం.	ప్రతివాది పేరు అడ్రసు:
207/62 :	మహమ్మద్ యూసఫ్ హుసేన్, ప్రొవయిటర్: అజిత్ అండ్ కంపెనీ ముస్తఫాబజార్, హైదరాబాద్.
208/62 :	సయ్యద్ అబ్దుల్ రజాక్ C/O ఎస్. ఎ. రజాక్ అండ్ సన్స్, చార్ కమాన్, హైదరాబాద్.
218/62 :	హీరాలాల్ భగీచంద్ లాహోటి, షేర్ బ్రోకర్, C/O శ్రీ లక్ష్మీ కమర్షియల్ కంపెని, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.
221/62 :	ఫాతిమా బేగం సాహెబా తండ్రి: తకిరుద్దీన్ ఖాన్, ఓ. యే. మీర్జా జసీర్ అహమ్మద్ మున్సిఫ్ కూచ ఇల్లు ముకరంజాగ్ కర్వెలమండి హైదరాబాద్.
222/62 :	మహమ్మద్ కలీలుల్లా షెరీఫ్, రిటైర్డు తహసీల్దార్ అండ్ పట్టాదార్ హబ్సిగూడ, నాంపల్లి, హైదరాబాద్.
223/62 :	పై అన్నీసా బేగం. హెచ్. కైదీ ఫియాత్ మంజిల్, శాలిగూడ, హైదరాబాద్.
225/62 :	సయ్యద్ సయీద్ హసన్ రజ్వి C/O సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ సాహెబ్ రజ్వి కైలేమండి మసీదువెనుక, హైదరాబాద్
227/62 :	సయ్యద్ అబ్దుల్ అజీత్ తండ్రి: సయ్యద్ అబ్దుల్ రజాక్, C/O ఎస్. ఎ రజాక్ అండ్ కంపెని, చార్ కమాన్, హైదరాబాద్
229/62 :	సయ్యద్ మహమూద్ అలీ తండ్రి: సయ్యద్ హుసేన్, భూస్వామి లోయిన్‌పల్లి, హైదరాబాద్.
234/62 :	మహమ్మద్ అబ్దుల్ జాహిల్, తండ్రి: కీ. శే. ఇబాదుల్ హసన్ పేట్ బ్యాచులర్స్ క్వార్టర్స్, రూమ్ నెం: 85 మోజంజాహి మార్కెట్, హైదరాబాద్.
235/62 :	సాహెబ్‌జాద, మీర్ ఖాసిమ్‌అలీఖాన్, మనవీరుద్దౌలా భవనం, 616 ఈశాబార్ చౌక్, హైదరాబాద్.
239/62 :	రకియుద్దీన్ అహమ్మద్ తండ్రి: నామతుల్లాఖాన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్, రెడ్ హిల్స్, హైదరాబాద్.

(సం.) టి. లక్ష్మయ్య
అఫీషియల్ లిక్విడేటర్
అఫీషియల్ లిక్విడేటర్, కార్యాలయం,
8-4-854, బర్కత్‌పురా, హైదరాబాద్-27
తేది: 18-9-1965

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్, తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్, నారాయణగూడ, హైదరాబాద్-ఆం.ప్ర.27

చిట్ టెండర్ ప్రకటన నెం. టి. ఎస్. ఐ/16 సం॥ 1965-66

దిగువ కట్టడపు పనులుచేయుటకై రిజిస్టర్డు కంట్రాక్టర్ల మరియు ప్రసిద్ధిగాంచిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లుకోరబడుచున్నవి. టెండరు ప్రతిదానికి నియమితమైన తేదీలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధాన కార్యాలయమునందు తెలంగాణా ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ గారిచే స్వీకరించబడును. అదేరోజు పగలు 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. కంట్రాక్టర్ల నియమించిన ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును. టెండరు డాక్యుమెంట్ల విలువ ఏ రూపమునగానీ తిరిగి ఇవ్వబడదు.

క్రమ సంఖ్య	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	ధరావతు రకం	పనిపూర్తి చేయు కాలము	టెండర్ పత్రముల విలువ సేల్స్ టాక్స్ తోసహా	టెండరు స్వీకరించే తేదీ	టెండరు పత్రములు అమ్మబడే తేదీలు	టెండరు పత్రములకై దరఖాస్తులు స్వీకరించే తేదీ
1	2	3	4	5	6	7	8	9
1.	మెదక్ జిల్లా హైదరాబాద్ తాలూకా హద్దునూరు గ్రామములో హద్దునూరు ప్రాజెక్టు నిర్మాణము.	L. S.	రు. 6,025/-	ఒక సంవత్సరం	అమ్మకంలోయే తేదీలలో తెల్పబడును.	18-10-65	8-10-65 నుండి 11-10-65	9-10-65

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై పేర్కొనిన తేదీలలో ఆఫీసు పనిచేయు సమయము ఉదయము 10-30 గం॥ నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ్చును.

సం॥ ఆర్. సి. రావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్కిల్ హైదరాబాద్-27 ఆం.ప్ర.

Edida Printed and published by N. Narothal Reddy M. A. forthe Golkonda Publications Ltd Golkonda Printing Press, Hyderabad (A.P)